

చార్టర్ బోటులో భారీ పేలుడు..
11 మందికి గాయాలు


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




మోదీకి వెంకటగిరి జామ్దానీ శ్రీవారి చిత్రం...


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 75 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 12-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ముగిసిన జగన్ విదేశీ పర్యటన

బెంగళూరు చేరుకున్న జగన్ దంపతులు



- 15 రోజుల పాటు యూరప్ లో గడిపిన జగన్
- బిజీ రాజకీయాలకు దూరంగా కుటుంబంతో కలిసి సరదాగా గడిపిన వైసీపీ అధినేత
- రెండు రోజుల పాటు బెంగళూరులో విశ్రాంతి తీసుకోనున్న జగన్

వైసీపీ అధినేత జగన్ తన విదేశీ పర్యటనను ముగించుకుని స్వదేశానికి చేరుకున్నారు. - మిగతా 2 లో

## ఏపీ-సింగపూర్ మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్

గుంటూరు మిర్చికి గ్లోబల్ మార్కెట్: మంత్రి లోకేశ్



- ★సింగపూర్‌తో ఏపీ వాణిజ్య బంధంపై మంత్రి లోకేశ్ చర్చలు
- ★విశాఖ లేదా కృష్ణపట్నం పోర్టులతో డిజిటల్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదన
- ★గుంటూరు మిర్చి ఎగుమతులకు సీఐసీ ప్లాట్‌ఫాం ద్వారా సహకారం
- ★ఏపీ-సింగపూర్ జాయింట్ కమాడిటీ ట్రేడ్ రౌండ్‌టేబుల్ ఏర్పాటుకు సూచన
- ★రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపిన సీఐసీ

ఏపీ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు చేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులువేస్తోంది. ఇందులో - మిగతా 2 లో

## 2027 గోదావరి పుష్కరాలలోపు
# పోలవరం పూర్తికి సహకరించాలి

- ▶▶ దిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- ▶▶ పోలవరం ప్రాజెక్టు తదుపరి పనులకు నిధులు మంజూరు చేయాలని పాటిల్‌కు వినతి
- ▶▶ కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ భేటీ




2027 గోదావరి పుష్కరాలలోపు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దిల్లీలో పర్యటిస్తున్న చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పలువురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో వరుస భేటీలు అయ్యారు. తొలుత పార్టీ ఎంపీలతో

## బంగారం కొనొద్దన్న మోదీ

వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ ఘాటు స్పందన



- ★ప్రజలు త్యాగాలు చేయాలన్న ప్రధాని మోదీ విజ్ఞప్తి
- ★ఇది వైఫల్యానికి నిదర్శనమంటూ రాహుల్ గాంధీ విమర్శ
- ★ఏడాది పాటు బంగారం కొనొద్దని, ఇంటి నుంచే పనిచేయాలని సూచించిన మోదీ
- ★ప్రతిసారీ బాధ్యతను ప్రజలపై నెట్టేస్తున్నారన్న రాహుల్

ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో - మిగతా 2 లో

# ఒక రోజు సీఎంగా మరో రోజు ఎమ్మెల్యేగా

ఆసక్తిగా మారిన విజయ్ ప్రమాణ స్వీకారం

- ▶▶ తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే ఎమ్మెల్యేగా విజయ్ ప్రమాణ స్వీకారం
- ▶▶ సీఎంగా 'దేవుడిపై ప్రమాణం'.. ఎమ్మెల్యేగా 'మనస్సాక్షిగా ధ్రువీకరిస్తున్నాను' అంటూ ప్రమాణం
- ▶▶ పెరంబూర్ ఎమ్మెల్యేగా కొనసాగుతూ, తిరుచి ఈస్ట్ స్థానానికి రాజీనామా
- ▶▶ తొలిసారి అసెంబ్లీకి హాజరైన టీవీకే సభ్యులు.. కొత్త ప్రభుత్వానికి ప్రొటెం స్పీకర్ సూచనలు
- ▶▶ పజాసేవకే ప్రాధాన్యత ఇవ్వాలని కొత్త ఎమ్మెల్యేలకు పిలుపు




తమిళనాడు ముఖ్యమంత్రిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత సి. జోసెఫ్ విజయ్, నేడు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. కొత్తగా ఏర్పాటైన 17వ తమిళనాడు అసెంబ్లీ

## సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని నెహ్రూ వ్యతిరేకించారు



- ➤సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్‌ల కృషి వల్లే ఆలయం పూర్తయిందని వెల్లడి
- ➤బుజ్జగింపు రాజకీయాలు చేసే శక్తులు దేశంలో ఇప్పటికీ ఉన్నాయని విమర్శ
- ➤రామాలయ నిర్మాణాన్ని కూడా కొందరు వ్యతిరేకించారని గుర్తు చేసిన మోదీ
- ➤అభివృద్ధి, వారసత్వం రెండూ తమ ప్రభుత్వ అజెండా అని స్పష్టీకరణ

ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం గుజరాత్‌లోని - మిగతా 2 లో

# ఇప్పటి వరకు చర్యలేవి?

బండి భగీరథ్ అంశంపై డీజీపీని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి

- ▶▶ 8న ఫిర్యాదు వస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న
- ▶▶ కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశం
- ▶▶ కేసు వివరాలను సీఎంకు వివరించిన డీజీపీ సీవీ ఆనంద్




కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ నెల 8వ తేదీన ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు

తెలంగాణకు ఏం ఇచ్చారు?: పొన్నం ప్రభాకర్

- జనగణన ఫారమ్‌లలో లోపాలు ఉన్నాయన్న పొన్నం
- బీసీలను విస్మరించారని విమర్శ
- గత 12 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమని సవాల్



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, హౌస్ హోల్డ్ సర్వే ఫారమ్‌లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వే ఫారమ్‌లో కేవలం ఎస్సీ, ఎస్టీ అనే ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, మెజారిటీ జనాభా కలిగిన బీసీల ప్రస్తావనే లేకపోవడం వారిని విస్మరించడమేనని మండిపడ్డారు. బీసీల అభివృద్ధికి కులగణన అత్యవసరమని, కేంద్రం ఈ విషయంలో వివక్ష - మిగతా 2 లో

## ఇరాన్ శాంతి ప్రతిపాదనను తిరస్కరించిన ట్రంప్

**మళ్లీ యుద్ధమేఘాలు?**



- ➤ఇరాన్ షరతులు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్న ట్రంప్
- ➤అమెరికా ప్రతిపాదనలను తోసిపుచ్చిన ఇరాన్
- ➤తాము తలొగ్గేది లేదన్న ప్రభుత్వం
- ➤అణు కేంద్రాలను కూల్చే వరకు యుద్ధం ఆగదన్న నెతన్యాహు
- ➤హర్మూజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు

మధ్యప్రాచ్యంలో గత రెండు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు ఇరాన్ చేసిన శాంతి ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చారు. ఇరాన్ షరతులు 'పూర్తిగా - మిగతా 2 లో

## చార్‌ధామ్ యాత్రకు వెళ్తున్నారా?

ఉత్తరాఖండ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ

- ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్రికులకు ప్రభుత్వం హెచ్చరిక
- మే 12, 13 తేదీల్లో భారీ వర్షాల నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ
- వాతావరణం కుదుటపడ్డాకే ప్రయాణం మంచిదని అధికారుల సూచన
- యాత్రికుల భద్రతకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడి
- విపత్తు హెచ్చరికల కోసం కొత్త సెల్ బ్రాడ్‌కాస్ట్ వ్యవస్థ ప్రారంభం



చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులు, పర్యాటకులకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం - మిగతా 2 లో

## నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు ప్రచారం చేస్తున్నారు

- ★నాపై కుట్ర జరుగుతోందంటూ బండి సంజయ్ భావోద్వేగం
- ★కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడంపై స్పందన
- ★రాజకీయంగా ఎదుర్కోలేకే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- ★సికింద్రాబాద్ సభలో వేదికపై కంటతడి పెట్టుకున్న బండి సంజయ్



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సభా వేదికపై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనపై కొందరు కుట్రలు పన్నుతున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేకే తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడం వెనుక రాజకీయ కుట్ర ఉందని - మిగతా 2 లో

## బంగారం కొనొద్దన్న మోదీ

మొదటిపేజీ తరువాయి - విమర్శలు చేశారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రజలు త్యాగాలు చేయాలంటూ ప్రధాని చేసిన విజ్ఞప్తి 'వైఫల్యానికి నిదర్శనం' అని ఆయన అభివర్ణించారు. సోమవారం నాడు ఎక్స్ వేదికగా రాహుల్ స్పందిస్తూ.. "నిన్న మోదీజీ ప్రజలను త్యాగాలు చేయమని అడిగారు. బంగారం కొనొద్దు, విదేశాలకు వెళ్లొద్దు, పెట్రోల్ వాడకం తగ్గించండి అన్నారు. ఇవి ఉపన్యాసాలు కాదు.. వైఫల్యానికి రుజువులు" అని పేర్కొన్నారు. "12 ఏళ్లలో ఆయన దేశాన్ని ఇంతటి స్థితికి తీసుకొచ్చారు. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైకి నెట్టివేసి, తాము తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఒక 'కాంప్రమైజ్డ్ ప్రధాని' దేశాన్ని నడిపించడం ఇక సాధ్యం కాదు" అని రాహుల్ తీవ్రంగా విమర్శించారు.

**ప్రధాని విజ్ఞప్తి ఇదే..**

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, పశ్చిమాసియా సంక్షోభం వల్ల దేశ విదేశీ మారక నిల్వలపై తీవ్ర ఒత్తిడి పడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఏడాది పాటు బంగారం కొనడం ఆపాలని, విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించి, మెట్రో, కార్ పూలింగ్ వంటివి ఉపయోగించాలని సూచించారు. అలాగే, వర్క్ ఫ్రమ్ హోమ్ (ఇంటి నుంచే పని) విధానాన్ని మళ్లీ పాటించాలని, వంట నూనెలు, ఎరువుల వాడకం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఏ విధంగానైనా విదేశీ మారకాన్ని ఆదా చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## ఇప్పటి వరకు చర్యలేవి?

మొదటిపేజీ తరువాయి - ప్రశ్నించారు. ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాలని డీజీపీని ఆదేశించారు. కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని డీజీపీ సమాధానం చెప్పారు. కేసు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు అంశంపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పూర్తి వివరాలు తెప్పించుకున్నారు. విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు. కాగా, తన కుమార్తెను బండి భగీరథ్ వేధిస్తున్నారంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల క్రింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు, బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు డబ్బుల కోసం తనను బెదిరిస్తున్నారని శుక్రవారమే భగీరథ్ కరీంనగర్ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది.

## ముగిసిన జగన్ విదేశీ పర్యటన

మొదటిపేజీ తరువాయి - గత నెల 26వ తేదీన తన భార్య భారతీ రెడ్డితో కలిసి యూరప్ వెళ్ళిన ఆయన, అక్కడ సుమారు 15 రోజుల పాటు తన కుమార్తెలతో గడిపారు. ఈ తెల్లవారుజామున యూరప్ నుండి నేరుగా బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న జగన్ దంపతులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో అందరినీ ఆకర్షించిన ప్రధాన అంశం జగన్ 'కొత్త లుక్'. సాధారణంగా తెలుపు రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్, ఫార్మల్ ప్యాంట్లలో కనిపించే జగన్, ఈసారి అందుకు భిన్నంగా జీన్స్ ప్యాంట్, షర్ట్ ధరించి చాలా క్యాజువల్ లుక్‌లో కనిపించారు. తన విదేశీ పర్యటనల్లో మాత్రమే ఆయన ఇలాంటి వెస్ట్రన్ దుస్తుల్లో కనిపిస్తుంటారని నెటిజన్లు చర్చించుకుంటున్నారు ప్రస్తుతం బెంగళూరులోని తన నివాసంలో ఉన్న జగన్, అక్కడ రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకోనున్నారు. ఆ తర్వాత తాడేపల్లికి చేరుకుని, తిరిగి పార్టీ కార్యకలాపాల్లో నిమగ్నమవ్వాలని భావిస్తున్నారు.

## చార్‌ధామ్ యాత్రకు వెళ్తున్నారా?

మొదటిపేజీ తరువాయి - కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. మే 12, 13 తేదీల్లో ప్రతికూల వాతావరణం ఉండొచ్చని అంచనా వేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో గఢ్వాల్ డివిజనల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే యాత్రికులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. యాత్రకు బయలుదేరే ముందు, ప్రయాణ సమయంలో వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. "మే 12, 13 తేదీల్లో వాతావరణం సున్నితంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రయాణ ప్రణాళికలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైతే, వాతావరణం సాధారణ స్థితికి వచ్చాక ప్రయాణిస్తే మరింత సౌకర్యంగా ఉంటుంది. యాత్ర సురక్షితంగా సాగేందుకు స్థానిక, జిల్లా అధికారుల సూచనలు పాటించాలి," అని ఆయన కోరారు. చార్‌ధామ్ యాత్రను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేశామని పాండే భరోసా ఇచ్చారు. ఇటీవలే, విపత్తుల సమయంలో ప్రజలను వేగంగా అప్రమత్తం చేసేందుకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ **(NDMA)**, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ **(C-DOT)** కలిసి 'సెల్ బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమ్'ను విజయవంతంగా పరీక్షించాయి. ఈ టెక్నాలజీ ద్వారా ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని నిర్దిష్ట ప్రాంతాల్లో ఉన్న మొబైల్ వినియోగదారులందరికీ ఒకేసారి హెచ్చరిక సందేశాలు పంపే వీలు కలిగింది. ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలకు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు

మొదటిపేజీ తరువాయి - చూపుతోందని ఆయన విమర్శించారు. తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షపై స్పందించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి సవాల్ విసిరారు. గత 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులపై సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద లేదా మరెక్కడైనా సరే బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్న కేంద్రం, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ, "రాష్ట్రానికి ఏం ప్రాజెక్టులు ఇస్తారో చెప్పకుండా, బంగారం కొనొద్దు అని సలహాలు ఇవ్వడానికే మోదీ వచ్చారా?" అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా నిధుల విడుదలపై స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, అయితే బీజేపీలాగా ఓట్ల కోసం దేవుడిని వాడుకోమని స్పష్టం చేశారు.

## నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు ప్రచారం చేస్తున్నారు



మొదటిపేజీ తరువాయి - ఆయన ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే, బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. 17 ఏళ్ల బాలికను వేధించారంటూ ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన బండి సంజయ్.. ఈ విషయంపై స్పందిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రధాని మోదీ సభకు ముందు తన ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఈ 'పొలిటికల్ హిట్ జాబ్' జరిగిందని అన్నారు. ఒక బీసీ నాయకుడిగా తాను ఎదగడాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని వ్యాఖ్యానించారు.

## ఒక రోజు సీఎంగా.. మరో రోజు ఎమ్మెల్యేగా

మొదటిపేజీ తరువాయి - తొలి సమావేశాల సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ప్రొటెం స్పీకర్ కరుప్పియా నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులందరితో ప్రమాణం చేయించారు. సీఎం విజయ్ తన ప్రమాణ స్వీకారంలో రెండు విభిన్న పద్ధతులు పాటించడం చర్చనీయాంశమైంది. సీఎంగా ప్రమాణం చేసేటప్పుడు "ఆండవన్ మీదు ఆనైయగ" (దేవుడిపై ప్రమాణంగా) అని చెప్పిన ఆయన, సోమవారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేసేటప్పుడు మాత్రం "ఉలమార ఉరుది కూరుగిరేన్" (మనస్సాక్షిగా ధ్రువీకరిస్తున్నాను) అని రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పెరంబూర్, తిరుచి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి గెలుపొందారు. ఆయన పెరంబూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగాలని నిర్ణయించుకుని, తిరుచి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానానికి త్వరలో ఉప ఎన్నిక జరగనుంది. విజయ్ ప్రమాణం చేసిన వెంటనే, టీవీకే సీనియర్ నేత ఎన్. ఆనంద్ (టి. నగర్), ఆధవ్ అర్జున (విల్లివాక్కం) కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. తొలిసారి అధికారంలోకి రావడంతో టీవీకే సభ్యులు ఎంతో ఉత్సాహంగా సభలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రొటెం స్పీకర్ కరుప్పియా మాట్లాడుతూ కొత్త సభ్యులకు అభినందనలు తెలిపారు. అనేక సవాళ్లను అధిగమించి కొత్త నాయకత్వం ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందని ప్రశంసించారు. "ప్రజలు మనల్ని సేవ చేయడానికి ఎన్నుకున్నారు. ఈ బాధ్యతను ప్రతి సభ్యుడు గుర్తించి చిత్తశుద్ధితో పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. పెరియార్, కామరాజర్, వేలు నాచియార్, అంజలై అమ్మాళ్ వంటి గొప్ప నేతల ఆశయాలను, హేతువాద, సామాజిక న్యాయ సూత్రాలను పాటిస్తూ కొత్త ప్రభుత్వం పనిచేయాలని ఆయన సూచించారు. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించి మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## ఇరాన్ శాంతి ప్రతిపాదనను తిరస్కరించిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి - ఆమోదయోగ్యం కాదు' అని ఆయన తేల్చిచెప్పారు. ఈ పరిణామంతో వారాలుగా జరుగుతున్న చర్చలు విఫలమై మళ్లీ యుద్ధం ప్రారంభమయ్యే అవకాశాలు పెరిగాయి. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ట్రంప్ స్పందిస్తూ "ఇరాన్ ప్రతినిధుల స్పందనను చదివాను. అది నాకు నచ్చలేదు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు!" అని పోస్ట్ చేశారు. యుద్ధం ప్రారంభం కావడానికి ప్రధాన కారణమైన ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇప్పటికే నియంత్రించామని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ సైనికంగా ఓడిపోయిందని చెబుతూనే, ఆ దేశం పెట్టిన షరతుల వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. మరోవైపు, ఇరాన్ తన శుద్ధి చేసిన యురేనియంలో కొంత భాగాన్ని గాఢత తక్కువ చేసి, మిగిలినదాన్ని మూడో దేశానికి తరలించడానికి అంగీకరించినట్టు 'వాల్ స్ట్రీట్ జర్నల్' తెలిపింది. చర్చలు విఫలమైతే ఆ యురేనియం తిరిగి తమకు అప్పగించాలనే హామీని ఇరాన్ కోరినట్టు మధ్యవర్తి పాకిస్థాన్ ద్వారా తెలిసిందని ఆ కథనం పేర్కొంది.

**ఇరువైపులా మొండిపట్టు**

అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ కూడా తిరస్కరించింది. తమకు అమెరికా యుద్ధ నష్టపరిహారం చెల్లించాలని, హర్మూజ్ జలసంధిపై పూర్తి సార్వభౌమాధికారం ఇవ్వాలని, ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. "శత్రువుకు ఎప్పటికీ తలొగ్గం. చర్చలు అంటే లొంగిపోవడం కాదు" అని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఎక్స్‌లో స్పష్టం చేశారు. మరోవైపు, ఇరాన్‌లోని యురేనియం నిల్వలను పూర్తిగా తొలగించి, అణు కేంద్రాలను కూల్చివేసే వరకు యుద్ధం ముగియదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించగా.. ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించింది. ఈ నేపథ్యంలో, హర్మూజ్ జలసంధిలో వాణిజ్య ప్రవాహాలను పునరుద్ధరించేందుకు బ్రిటన్, ఫ్రాన్స్ 40 దేశాలతో రక్షణ మంత్రుల సమావేశం ఏర్పాటు చేయనున్నాయి. ఈ పరిణామాల మధ్య ఇరు దేశాలు తమ మొండి వైఖరిని వీడకపోవడంతో మధ్యప్రాచ్యంలో శాంతి ప్రక్రియ ప్రశ్నార్థకంగా మారింది.

## ఏపీ-సింగపూర్ మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్

మొదటిపేజీ తరువాయి - భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. సోమవారం ఆయన సింగపూర్ కమాడిటీస్ ఇంటిలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో గ్లోరియా వూతో సమావేశమై రాష్ట్ర ఎగుమతులను ప్రోత్సహించేందుకు పలు కీలక ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా సింగపూర్, ఏపీలోని విశాఖపట్నం లేదా కృష్ణపట్నం పోర్టు మధ్య ఒక డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "సీఫుడ్, వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజాలు, ఫార్మాస్యూటికల్ రంగాల్లో వాణిజ్య అనుసంధానం కోసం సీఐసీ సహకారం ఆశిస్తున్నాం. సీఐసీకి చెందిన బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి కాగిత రహిత వాణిజ్యం, సరుకు రవాణాలో పారదర్శకత తీసుకురావచ్చు. దీని కోసం ఏపీలోని ఓడరేవుకు, సింగపూర్‌కు మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలి" అని కోరారు.

**గుంటూరు మిర్చికి కొత్త మార్కెట్**

కోవిడ్ మహమ్మారికి ముందు సీఐసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి చైనాకు మిర్చి ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని, అయితే సంస్థాగత మద్దతు కొరవడటంతో ఆగిపోయిందని లోకేష్ గుర్తుచేశారు. "ఆ వాణిజ్య కారిడార్‌ను పునరుద్ధరించడం ద్వారా గుంటూరు మిర్చికి కొత్త మార్కెట్‌ను అందించవచ్చు. ఇందుకు సీఐసీ తమ ప్లాట్‌ఫాం ద్వారా సహకరించాలి. రాష్ట్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓ) నాణ్యమైన సరుకును గ్రేడింగ్ చేసి సరఫరా చేస్తాయి. కొనుగోలుదారులతో అనుసంధానం, వాణిజ్య ఫైనాన్సింగ్ వంటి విషయాల్లో సీఐసీ తోడ్పాటు అందించాలి. ముందుగా మిర్చి ఎగుమతులపై పైలట్ ప్రాజెక్టు ప్రారంభిద్దాం" అని లోకేశ్ సూచించారు. ఇందుకోసం సీఐసీ తన చైనా కొనుగోలుదారుల నెట్‌వర్క్‌ను, ఫైనాన్స్ యంత్రాంగాన్ని క్రియాశీలం చేయాలని కోరారు.



**రౌండ్‌టేబుల్ సమావేశానికి సూచన**

మిర్చితో పాటు ఏపీ నుంచి ఎగుమతికి అనువైన ఇతర సరుకులను గుర్తించేందుకు ఒక వేదికను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. "ఏపీలోని ఎగుమతిదారులు, సీఐసీ, ఎంటర్‌ప్రైజ్ సింగపూర్, ఎస్‌జీఎక్స్‌లను ఒకచోట చేర్చి 'ఏపీ--సింగపూర్ జాయింట్ కమాడిటీ ట్రేడ్ రౌండ్‌టేబుల్' సమావేశాన్ని నిర్వహించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఓడరేవుల ఆధారిత పారిశ్రామికీకరణపై దృష్టి సారించిందని, తద్వారా రాష్ట్ర ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, మిర్చి ఎగుమతుల్లో 40-45 శాతం వాటా కలిగి ఉందని వివరించారు.

**ప్రతిపాదనలు పరిశీలిస్తామన్న సీఐసీ సీఈవో**

మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై సీఐసీ సీఈవో గ్లోరియా ఊ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా కొనుగోలుదారులు, అమ్మకందారులు, లాజిస్టిక్స్ ప్రొవైడర్లను అనుసంధానించే ఒక డిజిటల్ బీ2బీ మార్కెట్‌ప్లేస్ అని ఆమె వివరించారు. బ్లాక్‌చెయిన్ ఆధారిత భద్రత, ఒకే క్లిక్‌తో కస్టమ్స్ క్లియరెన్స్, సప్లై చైన్ ఫైనాన్స్ వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని గ్లోరియా వూ హామీ ఇచ్చారు.

## సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని నెహ్రూ వ్యతిరేకించారు

మొదటిపేజీ తరువాయి - సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని నెహ్రూ వ్యతిరేకించారని ఆరోపించారు. బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ ఆత్మగౌరవాన్ని పక్కనపెట్టే శక్తులు దేశంలో ఇప్పటికీ ఉన్నాయని, అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం నిర్వహించిన 'సోమనాథ్ అమృత్ మహోత్సవ్'లో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "1951లో సోమనాథ్ ఆలయ పునఃప్రతిష్ఠ కేవలం ఒక సాధారణ విషయం కాదు. అది భారతదేశ స్వతంత్ర నాగరిక స్పృహకు ప్రతీక" అని అన్నారు. స్వాతంత్ర్యానంతరం ఆలయ పునర్నిర్మాణానికి అంకితభావంతో పనిచేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ల సేవలను ప్రధాని కొనియాడారు. "500కు పైగా సంస్థానాలను ఏకం చేసి ఆధునిక భారతాన్ని నిర్మించిన సర్దార్ పటేల్, సోమనాథ్ పునర్నిర్మాణం ద్వారా మన ప్రాచీన వైభవాన్ని తిరిగి పొందుతున్నామన్న సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చారు" అని మోదీ వివరించారు. అయితే, ఈ మహత్కార్యానికి నెహ్రూ నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైందని మోదీ ఆరోపించారు. "ఆలయ పునర్నిర్మాణం కోసం సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్ ఎంతో కృషి చేశారు. కానీ, వారికి నెహ్రూ జీ నుంచి ఎంత వ్యతిరేకత వచ్చిందో మనందరికీ తెలుసు. ఈ రోజు నేను ఆ వివరాల్లోకి వెళ్లడం లేదు. కానీ, సర్దార్ పటేల్ సంకల్పం ముందు ఏదీ నిలవలేదు. శతాబ్దాల అవమానాన్ని చెరిపేస్తూ సోమనాథ్ ఆలయం పునర్నిర్మితమైంది" అని మోదీ పేర్కొన్నారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని ప్రస్తుత రాజకీయాలతో ముడిపెడుతూ.. "జాతీయ ఆత్మగౌరవం కంటే బుజ్జగింపు రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చే శక్తులు ఇప్పటికీ ఉన్నాయి. అయోధ్యలో రామమందిర నిర్మాణం సమయంలోనూ ఇదే తరహా వ్యతిరేకత చూశాం. మనం ఇలాంటి సంకుచిత రాజకీయాలను దాటి ముందుకు సాగాలి. అభివృద్ధి, వారసత్వం రెండింటినీ కలిపి ముందుకు తీసుకెళ్లాలి" అని అన్నారు. గత పదేళ్లలో కాశీ విశ్వనాథ్ ధామ్, ఉజ్జయిని మహాకాల్ మహాలోక్, కేదార్‌నాథ్ పునర్నిర్మాణం వంటి ప్రాజెక్టుల ద్వారా దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ తెలిపారు. ఈ వేడుకలు కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కోసం కాదని, రాబోయే వెయ్యేళ్లకు దేశానికి స్ఫూర్తినిచ్చే పండుగ అని ఆయన అభివర్ణించారు. అంతకుముందు ప్రధాని ఆలయంలో జరిగిన కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 2027 గోదావరి పుష్కరాలలోపు

## పోలవరం పూర్తికి సహకరించాలి

మొదటిపేజీ తరువాయి - సమావేశమై, దిల్లీలో వివిధ శాఖల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి సహకారం అందించాలి: తొలి దశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కోరారు. ఇప్పటికే తాను స్వయంగా 5 సార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించినట్టు వివరించారు. 2026 ఏప్రిల్ 2 నాటికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని చెప్పారు. గ్యాప్? 1, గ్యాప్? 2లో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్‌లో ఉండటంతో 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని కేంద్రమంత్రిని చంద్రబాబు కోరారు. దీనివల్ల పోలవరం ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని స్పష్టం చేశారు. సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాల్వల సామర్థ్యం 17,500 క్యూసెక్కులకు పెంచామన్నారు. కాల్వల సామర్థ్యం పెంచిన మేరకు నిధులను రీఎంబర్సు చేయాలని అన్నారు. ప్రాజెక్టు తదుపరి పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలోని వివిధ పథకాల పునరుద్ధరణకు నిధుల మంజూరు కోరుతూ లేఖ రాశారు. ఆనకట్ట ఎత్తు పెంచితే విఘాతం: రాష్ట్రవ్యాప్తంగా 297 నీటి వనరుల పునరుద్ధరణకు రూ.285 కోట్ల నిధుల విడుదలకు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. సుప్రీం తీర్పు వచ్చేవరకూ ఆలమట్టి ఎత్తుపై గెజిట్ విడుదల చేయవద్దని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆనకట్ట ఎత్తును 524.25 మీటర్లకు పెంచితే ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని తెలిపారు. కేంద్ర జలశక్తి శాఖకు సీఎం చంద్రబాబు లేఖ: పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరుకు సీఎం చేయాలని కేంద్రమంత్రిని కోరారు. వృథాగా పోయే 200 టీఎంసీల వరద జలాలను మళ్లించేలా ప్రాజెక్టు చేపడుతున్నట్టు వెల్లడించారు. వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి గెజిట్ ప్రకారం ముందుకెళ్తామన్నారు. 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణం చేపడతామని అన్నారు. అవసరమైన భూసేకరణకు ఒడిశాను ఆదేశించాల్సిందిగా పాటిల్‌కు సీఎం చంద్రబాబు లేఖ ఇచ్చారు. ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తాం: సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కేంద్రమంత్రి పాటిల్?తో భేటీ అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కరవు రహితంగా మార్చే ప్రాజెక్టు పోలవరమని అన్నారు. కేంద్రం అందిస్తున్న సహకారానికి మంత్రి నిమ్మల ధన్యవాదాలు తెలియజేశారు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి కానుందని పేర్కొన్నారు. ప్రధాని చేతుల మీదుగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ పట్టించుకోని తుంగభద్రకు మొత్తం గేట్లను కొత్తవి నిర్మిస్తున్నామని అన్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానం యాక్షన్ ప్లాన్ తయారీపై కేంద్రమంత్రి పాటిల్?తో చర్చించామని నిమ్మల వెల్లడించారు. దిల్లీ పర్యటనలో భాగంగా అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విభజన చట్టంలోని పెండింగ్ హామీల్లో పెండింగ్ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో మరిన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుపై పలు ప్రతిపాదనలు అందించినట్లు తెలిసింది. ముఖ్యంగా గత ఐదేళ్లలో రాష్ట్రానికి రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, కోఆపరేటివ్ శాఖ నుంచి రాష్ట్రానికి మరింత సహకారంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదలలో జాప్యం లేకుండా చూడాలని కోరారు. అమరావతి పనుల పురోగతిని వివరించి నిధుల సహకారం పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# బంగారం కొనొద్దు.. దుబారా ఖర్చులు తగ్గించండి..! దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక పిలుపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 11 (అఖండ భూమి న్యూస్):** దేశంలో పెరుగుతున్న అంతర్జాతీయ ఆర్థిక ఒత్తిళ్లు, ముడి చమురు ధరల భారం, విదేశీ మారక నిల్వల పరిరక్షణ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కీలక సూచనలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. హైదరాబాద్ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో మాట్లాడిన ప్రధాని మోదీ.. దేశ ఆర్థిక స్థిరత్వం కోసం ప్రజలు కొంతకాలం త్యాగాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చినట్లు సమాచారం. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల పెరుగుదల కారణంగా భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో దేశ ప్రజలు అవసరం లేని ఖర్చులను తగ్గించుకోవాలని, ముఖ్యంగా బంగారం కొనుగోళ్లను కొంతకాలం పూర్తిగా నిలిపివేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

### "ఏడాది పాటు బంగారం కొనకండి"

భారతదేశం ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశాల్లో ఒకటని ప్రధాని పేర్కొన్నట్లు సమాచారం. భారీగా బంగారం దిగుమతులు జరగడం వల్ల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతోందని తెలిపారు. అందుకే పండుగలు, వివాహాలు, శుభకార్యాల పేరుతో అధికంగా బంగారం కొనుగోలు చేయకుండా ప్రజలు నియంత్రణ పాటించాలని విజ్ఞప్తి చేశారు. "గతంలో దేశం సంక్షోభాల్లో ఉన్నప్పుడు ప్రజలు బంగారం దానం చేసేవారు.. ఇప్పుడు కనీసం కొంతకాలం బంగారం కొనకుండా దేశానికి సహకరించండి" అని ప్రధాని వ్యాఖ్యానించినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

### పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించండి

ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరుగుతున్నా.. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం వేయకుండా చర్యలు తీసుకుంటోందని ప్రధాని వెల్లడించినట్లు సమాచారం. అయితే ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, మెట్రో రైళ్లు, బస్సులు వంటి ప్రజా రవాణాను ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని, కార్ పూలింగ్ అలవాటు చేసుకోవాలని, సరుకు రవాణాలో గూడ్స్ ట్రైన్లను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. "పెట్రోల్, డీజిల్ ఆదా చేయడం అంటే దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడడమే" అని ప్రధాని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

### మళ్లీ వర్క్ ఫ్రమ్ హోమ్ అవసరం

కరోనా సమయంలో అమలు చేసిన వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం వల్ల ఇంధన వినియోగం గణనీయంగా తగ్గిందని ప్రధాని గుర్తు చేసినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో మళ్లీ అవసరమైతే ఆన్‌లైన్ సమావేశాలు, వర్చువల్ మీటింగ్‌లు, ఇంటి నుంచే పని చేసే విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ తగ్గడం, ఇంధన వినియోగం తగ్గడం, కాలుష్యం నియంత్రణ వంటి ప్రయోజనాలు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా సాధ్యమవుతాయని పేర్కొన్నట్లు తెలుస్తోంది.

### స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వండి

విదేశీ వస్తువులపై ఆధారపడటం తగ్గించి "స్వదేశీ" ఉత్పత్తులను వినియోగించాలని ప్రధాని పిలుపునిచ్చినట్లు సమాచారం. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే విదేశీ టూర్లు, డెస్టినేషన్ వెడ్డింగ్స్, లగ్జరీ ఖర్చులను కొంతకాలం వాయిదా వేసుకోవాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్య వినియోగాన్ని తగ్గించడం ప్రస్తుతం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

### రైతులకు ప్రత్యేక సూచనలు

రైతులు రసాయన ఎరువులు, కెమికల్ పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని సూచించినట్లు సమాచారం. సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని, భూసారాన్ని కాపాడాలని అన్నారు. సోలార్ పంపుల వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యుత్ మరియు డీజిల్ వినియోగాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.

### దేశ ప్రయోజనాల కోసం ప్రజల సహకారం అవసరం

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న వేళ దేశ ప్రజలు ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చినట్లు సమాచారం. "దేశం కోసం చావడం కాదు.. దేశం కోసం బాధ్యతగా బతకాలి" అనే సందేశాన్ని ఆయన ఇచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఆర్థిక క్రమశిక్షణ, ఇంధన ఆదా, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, అవసరం లేని ఖర్చుల నియంత్రణ ద్వారా దేశం ఈ సంక్షోభ పరిస్థితులను అధిగమించగలదని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 11 (అఖండ భూమి న్యూస్):** విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం పాల్వంచ మండలం భవానిపేట్ తాండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ, నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థినులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జయరాజ్ పాల్వంచ తాసిల్దార్ జనార్ధన్. డిఎల్పిఓ శ్రీనివాస్. వీవశీ. ప్రిన్సిపల్ మహిషా. ఐవషీ సుకన్య సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

దేవస్థానంలో సంప్రదాయబద్ధంగా నిర్వహింపబడిన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

ఉదయం శోభాయమానంగా జరిగిన కలశయాత్రలి

కలశయాత్రలో పాల్గొన్న సుమారు 1000 మంది భక్తులు

శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞం

ఎల్.ఈ.డి స్క్రీన్‌పై ప్రదర్శించబడిన జాతీయ ప్రసారం

ఈ సాయంత్రం ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు

దేవస్థానంలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది.















**శ్రీశైలం మే 11 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,ధర్మకర్తలమండలి ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ కారుపర్తి నాగమల్లేశ్వరరావు, ఆకుల శ్రీనివాసులు, అర్చకస్వాములు, వేదపండితులు, పలువురు దేవస్థానం అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. కార్యక్రమములో భాగంగ ఆలయప్రాంగణములోని అక్కమహాదేవి అలంకారమండపంలో సహస్రకలశారాధన కార్యక్రమం నిర్వహించబడింది. ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత సహస్రకలశారాధన కార్యక్రమం జరిగింది. గంగానది పుణ్యనదీజలాలను కలశంలోకి ఆహ్వానిస్తూ కలశారాధన నిర్వహించబడింది.



కలశారాధన తరువాత పుణ్యజల కలశాలను భక్తులకు అందజేయబడ్డాయి. భక్తులందరు కూడా భక్తిశ్రద్ధలతో కలశాలను తలపై ధరించి కలశయాత్రలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం నుంచి గంగాధర మండపం వరకు, అక్కడి నుంచి నందిగుడి వరకు, నందిగుడి నుంచి మల్లికార్జునసదన్ మీదుగా క్షేత్రపాలకుడైన బయలువీరభద్రస్వామి ఆలయం వరకు ఈ కలశయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం బయలువీరభద్రస్వామి ఆలయం నుంచి గంగాధర మండపం మీదుగా ఆలయప్రాంగణం వరకు కలశయాత్ర కొనసాగించబడింది. కలశయాత్ర అనంతరం శ్రీవృద్ధమల్లికార్జునస్వామివారికి శాస్త్రోక్తంగా కలశాభిషేకం జరిపించబడింది. ఈ కలశయాత్రలో సుమారు 1000, మంది భక్తులు పాల్గొన్నారు. కలశయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీస్వామి వారి అలంకార దర్శనం, అమ్మవార్ల దర్శనం కల్పించబడింది.

### శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞం

కలశయాత్ర తరువాత శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞకార్యక్రమం ప్రారంభించబడింది. ఇందులో భక్తులందరు కూడా శివపంచాక్షరీ నామాన్ని లిఖించేందుకు వ్రాసేందుకు వీలుగా శివపంచాక్షరీ పుస్తకాలను, కలములు పెన్నులుదేవస్థానం భక్తులకు అందజేసింది. అనంతరం భక్తులందరు కూడా శివపంచాక్షరీ మంత్రాన్ని వ్రాయడం జరిగింది. ఈ శివపంచాక్షరి పుస్తకాలను శ్రీస్వామిఅమ్మవార్లకు సమర్పించడం జరుగుతుంది.

### ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు

సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగానే ఈ సాయంకాలం గంగాధర మండపం వద్ద ఏర్పాటు చేయబడిన ప్రత్యేక వేదిక వద్ద పలు ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ముందుగా సత్యంస్వామి మరియు వారి బృందం, వనపర్తి వారిచే శివభజనలు నిర్వహించబడుతాయి. తరువాత తాతా సందీప్‌శర్మ, రాజమహేంద్రవరం వారిచే ఓంకార ప్రాశస్త్యంపై ప్రవచనం ఏర్పాటు చేయబడింది. అనంతరం సుప్రియ బృందం, విజయనగరం వారిచే పేరిణి శివతాండవం ప్రదర్శించబడుతోంది.కాగా ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ సోమనాథ ఆలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాలు మరియు ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాల సందర్భంగా భారత ప్రభుత్వ సాంస్కృతికశాఖ దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరున పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా దేవదాయశాఖ ఉత్తర్వుల మేరకు దేవస్థానం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ధార్మికచైతన్యానికి, సంప్రదాయ పరిరక్షణకు దేవాలయమే ఆలవాలమన్నారు. అందుకే సమాజానికి దిశానిర్దేశం చేసే వ్యవస్థలో దేవాలయానికి ఎంతో ప్రత్యేకస్థానముందన్నారు. ధర్మం అనేది సమాజాన్ని సక్రమమార్గంలో నడిపిస్తుందన్నారు. ధర్మాచరణ వల్ల పటిష్టమైన సమాజం ఏర్పడుతుందన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 11 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని 22వ వార్డులో యలగాల బజార్ లో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పట్టణ నాయకులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.8 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డును సకాలంలో నిర్మించాలని, నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా పనులు చేయాలని ప్రత్తిపాటి గుత్తేదారుకు స్పష్టంచేశారు. రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత పరీక్షలు జరిపి, వివరాలు తనకు తెలియచేయాలని మున్సిపల్ అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, గాలం కోటి, కూనల ప్రమీల,మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 14వవార్డులో నరకప్రాయంగా మారిన డ్రైనేజ్ వ్యవస్థ తక్షణమే పూడికతీత ప నులు చేపట్టాలని.సిపిఐ డిమాండ్



**పత్తికొండ మే11అఖండభూమిన్యూస్ :** పట్టణంలో 14వవార్డు ఆంజనేయ నగర్ లో డ్రైనేజీ కాలువల గత కొన్ని సంవ త్సరాలుగా పూడిక తీయకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని సిపిఐ బృందం డిమాండ్ చేసింది సోమ వారం ఆంజనేయ నగర్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాసాహెబ్.యు. కారుమంచి,సిపిఐ పట్టణ కార్యదర్శి ఎ న్.రామాంజనేయులు వార్డులో ఉన్నస మస్యలను పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వివిధ వార్డులలో సమస్యలు ఎక్కడికక్కడే పే రుకుపోయాయని 14వవార్డులో పరి స్థితి మరి దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే డ్రైనేజ్ కాలువ నిండిపోయి మురుగునీ రు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లు తుంది దీనివల్ల దోమలు ఉధృతంగా పె రిగి ప్రజలు రోగాల బారిన పడుతూ ఆ స్పత్రిలో తిరగాల్సి వస్తుంది అని అలాగే కాలనీలో మురుగునీరు సమస్య వల్ల చదువుకునే బీసీ హాస్టల్ విద్యార్థుల ప రిస్థితి చాలా నరకప్రాయంగా ఉందని రాత్రుల పూట దోమకాటలకు నిద్ర లేని రాత్రులు గడపాల్సి వస్తుందని ఇందువ ల్ల చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు అలాగే కొంతమంది ఈ సమస్య వల్ల హా స్టల్ లో ఉండలేక పోతున్నారని ఈ వి షయంపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించుకున్న వారి ఏ మాత్రం పట్టించుకోకుండా నిద్రమత్తులో ఉన్నారని మండి పడ్డారు గ్రామపంచా యతీ అధికారులు ఇప్పటికైనా స్పందిం చి యుద్ధ ప్రాతిపదిక పనులు14వ వా ర్డు డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాల ని లేనిపక్షంలో పట్టణ ప్రజలను కలుపు కొని ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నా రు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ స హాయకార్యదర్శిలుఎంకే.సుంకన్న.ఎం.ఖాన్ ,రామాంజనేయులు,వీరన్న మహి ళలు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో కాల ని ప్రజలు తదితరులు పాల్గొనడం జరి గింది.

# అంగన్వాడీ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలి:సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి.:ఎస్ నాగేంద్ర కుమార్

అర్హులైన ఆయాలకు వెంటనే పదోన్నతులు కల్పించాలి



**అనంతపురం (ఎబి నెట్వర్క్ ) మే 11 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో అంగన్వాడీ వర్కర్లు, ఆయాలపై జరుగుతున్న రాజకీయ వేధింపులు, తప్పుడు ఫిర్యాదులు, అధికారుల అక్రమ చర్యలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి శశికళ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. జిల్లాలో ఐసిడిఎస్ పి.డి.లు స్థిరంగా లేకపోవడం వల్ల సమస్యలు "ఎక్కడ వేసిన గొంగళి అక్కడ" అన్నట్టుగా పేరుకుపోతున్నాయని యూనియన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తాడిపత్రి, రాప్తాడు, కనేకల్, కళ్యాణదుర్గం తదితర ప్రాజెక్టులలో అంగన్వాడీ వర్కర్లపై రాజకీయ కక్షసాధింపు చర్యలు, తప్పుడు ఫిర్యాదులు, మెమోలు, షోకాజ్ నోటీసులు పెరిగిపోతున్నాయని తెలిపారు. వాస్తవ నిర్ధారణ లేకుండా వర్కర్లను వేధించడం ఆపాలని, అర్హులైన ఆయాలకు వెంటనే పదోన్నతులు కల్పించాలని, బాధిత వర్కర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, "జిల్లాలో అంగన్వాడీ సోదరీలపై రాజకీయ వేధింపులు, తప్పుడు కేసులు పెరగడం అతి దారుణం. అధికారులు రాజకీయ ఒత్తిడికి లొంగి వర్కర్లను లక్ష్యంగా చేసుకోవడం ఆపాలి. అర్హత కలిగిన ఆయాలకు పదోన్నతులు వెంటనే ఇవ్వాలి, లేకపోతే తీవ్ర పోరాటాలకు సిద్ధంగా ఉన్నామ"ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రమాదేవి, కోశాధికారి కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

# గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో టెన్త్ టాపర్లకు ఘన సన్మానం,ప్రోత్సాహక బహుమతులు

ముఖ్య అతిథిగా జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ

అంబటి బుజ్జి,వెలుగుల నాని,గోపిశెట్టి శ్రీను సొంత నిధులతో సన్మానం..







**ప్రత్తిపాడు, మే 11 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు ప్రభుత్వ హైస్కూల్లో పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులు దాటిన విద్యార్థులకు యువ నాయకులు అంబటి బుజ్జి వెలుగుల నాని,గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించి రూ.3 వేలు విలువ చేసే ప్రోటీన్ ఫుడ్,కాలేజీ బ్యాగ్,భోజనం క్యారియర్,వాటర్ బాటిల్ తదితర బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జనసేన నాయకుడు గోపిశెట్టి శ్రీను మాట్లాడుతూ వచ్చే ఏడాది పదో తరగతి ఫలితాల్లో 585 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.25 వేల ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని ప్రకటించారు.ప్రత్తిపాడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ ప్రసాద్,జనసేన జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్,ప్రత్తిపాడు,కిర్లంపూడి మండలాల జనసేన అధ్యక్షులు రామకుర్తి కామేష్,గాబు సుభాష్,నాయకులు గంగిరెడ్ల మణికంఠ,పలివెల వెంకటేష్,పత్రి రమణ,గెడ్డం చంటి,ముత్యాల రాంబాబు,మాగాపు వీరబాబు,శీరం శ్రీను,కుప్పిన శ్రీను,అమరాది శివ,సిరిపురపు శ్రీను,అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 12-05-2026

## దేవనకొండ మండల రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు: ఇన్చార్జి ఏవో మున్నెమ్మ



**దేవనకొండ, మే 11 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా భారీ రాయితీతో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయనున్నట్లు దేవనకొండ మండల వ్యవసాయ అధికారి (ఇన్‌చార్జి) మున్నెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయాన్ని యాంత్రీకరణ దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ అవకాశం కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు.ట్రాక్టర్ అనుబంధ పరికరాలు, రోటవేటర్లు, వేరుశనగ వొలుచు మిషన్లు, పవర్ టిల్లర్లు మరియు స్ప్రే పంపులు రాయితీపై లభించనున్నాయి.?ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు: 50 శాతం రాయితీ. జనరల్ కేటగిరీ రైతులకు: 40 శాతం రాయితీ.ఆసక్తి గల రైతులు ఈనెల 19వ తేదీ లోపు తమ సమీపంలోని మీసేవ కేంద్రం ద్వారా గానీ లేదా రైతు సేవా కేంద్రం (ఆర్ ఎస్ కె) నందు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.ట్రాక్టర్ పరికరాల కోసం దరఖాస్తు చేసే రైతులు తప్పనిసరిగా ట్రాక్టర్ ఆర్.సి,ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ బుక్ వెంట తీసుకురావాలని తెలిపారు. ఇతర వివరాల కోసం స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని కోరారు.?మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో మున్నెమ్మ విజ్ఞప్తి చేశారు.

## పాలచర్ల నాగేంద్ర చౌదరి మాతృమూర్తి మరణానికి సంతాపం తెలిపిన అన్నవరం దేవస్థానం ఈవో, బోర్డు మెంబర్స్ పర్వత సురేష్, పలువురు బోర్డు సభ్యులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 11 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం దేవస్థానం పాలక మండల సభ్యులు, టిడిపి యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మాతృమూర్తి అనంతలక్ష్మి స్వర్గస్తురాలైన విషయం తెలుసుకున్న అన్నవరం శ్రీ సత్యదేవ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి చక్రధర్ రావు, టీడీపీ రాష్ట్ర సెక్రెటరీ, అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు పర్వత సురేష్ , ఇతర బోర్డు సభ్యులు జగ్గంపేటలోని వారి నివాసానికి వెళ్లి పాలచర్ల నాగేంద్ర చౌదరి ని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి స్వర్గీయ అనంతలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో చక్రధర్ రావు మాట్లాడుతూ, నాగేంద్ర చౌదరి తల్లి గారి మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, అనంతలక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివంగతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ సత్యదేవ స్వామి వారిని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర సెక్రెటరీ , బోర్డు సభ్యులు పర్వత సురేష్ మాట్లాడుతూ, నాగేంద్ర చౌదరి గారి కుటుంబానికి ఈ కష్ట సమయంలో తమ పూర్తి అండగా ఉంటామని తెలిపారు. తల్లి అనే దైవాన్ని కోల్పోవడం తీరని లోటని, ఈ విషాదాన్ని భరించే శక్తిని భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు. టిడిపి నేతలు ముసిరెడ్డి నాగేశ్వరరావు, ముంద్రు ఎర్రబాబు, ఉప్పలపాటి బుల్లెబ్బ, కందుల సత్యనారాయణ, కాకరపల్లి కామేశ్వరరావు, మీసాల సత్తిబాబు, చేలికాని హరిగోపాల్, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో హనుమాన్ జయంతిని విజయవంతం చేయండి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం ఎం పి యు పి స్కూల్ వద్ద గత కొన్ని ఏళ్లుగా హనుమాన్ గుడిని ఏర్పాటు చేసిన ఆలయ ధర్మకర్త పైల పోతురాజు ప్రతి ఏడాది హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించడం జరుగుతుంది . అందులో భాగంగా మంగళవారం ఆంజనేయస్వామి గుడి వద్ద వేకువజాము నుండి పూజలు అభిషేకములు నిర్వహించబడుతుందని భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని స్వామివారిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి గుడి ప్రాంగణం దగ్గర అన్నసంతర్పణ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు అందరూ పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్త పోతురాజు తెలిపారు ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సహకారంతో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు

## రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసిన జనసేన పార్టీ నాయకులు

సూర్యచంద్ర సురేష్ హరినాథ్






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 11 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరుసర్ఫరాల శాఖ. ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ని విజయవాడలో తమ క్యాంపు కార్యాలయంలో సోమవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం కన్వీనర్ రాజాన వీర సూర్య చంద్ర అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ సెక్రటరీ అల్లాడ సురేష్ పంచాడ హరినాథ్ కలసి ఆయనకు శాలువా కప్పి సత్కరించడం జరిగింది అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు అలాగే ప్రజలకు ఎప్పుడు అందుబాటులోనే ఉండి వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని నాదెండ్ల మనోహర్ కోరారు

## శ్రీశైల దేవస్థానానికివెండి నాగాభరణం సమర్పణ





**శ్రీశైలం మే 11 (అఖండ భూమి న్యూస్):** యం . దినేష్, మదనపల్లి, అన్నమయ్య జిల్లా వారు అయిదు శిరస్సులతో కూడిన వెండి నాగాభరణాన్ని దేవస్థానమునకు సమర్పించారు. ఈ వెండి నాగాభరణం బరువు 2 కేజీల 610 గ్రాములు. ఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపములో దాతలు వీటిని అమ్మవారి ప్రధానార్చకులు విజయస్వామి, వేదపండితులు గంటి రాధకృష్ణశర్మ, అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా శ్రీమతి సావిత్రిలకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# ప్రజలకు ఉపయోగపడేదే నిజమైన అభివృద్ధి : ప్రత్తిపాటి

జనం అడిగింది చేయడంతో సరిపెట్టకుండా...
అభివృద్ధిపై వారి సంతృప్తిని తెలుసుకోండి

మున్సిపల్ కమిషనర్ సహా, కిందిస్థాయి సిబ్బంది
క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే అభివృద్ధి పనులకు
శ్రీకారం చుట్టాలి.

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో
చిలకలూరిపేట ఉన్నత స్థానంలో ఉండాలి.

ప్రధాన చెరువు కట్టల్ని బలోపేతం చేసి వాకింగ్
ట్రాక్ లు నిర్మించండి.

స్టేడియం, ఆడిటోరియం నిర్మాణ అంచనాలు
సిద్ధం చేయండి.

శ్మశానవాటికల్ని సకల హంగులతో మోడల్
పార్కుల్లా మార్చాలి.

శివారు ప్రాంత సమస్యలపై యంత్రాంగం ప్రత్యేక
శ్రద్ధ పెట్టాలి.

పట్టణంలో అభివృద్ధి పనుల్ని స్వయంగా
పరిశీలించిన ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట మే 11( అఖండ భూమి న్యూస్ ):** ప్రజలు, నాయకులు అడుగుతున్నారు.. అభివృద్ధి పనులు చేసేస్తున్నాం.. మన పని అయిపోయిందంటే కుదరదని, చేసే పనులు ప్రజలకు ఎంతమేర ఉపయోగపడుతున్నాయి.. వాటి వల్ల వారి సమస్యలు తీరాయా లేదా.. వారి సంతృప్తి స్థాయి పెరిగిందా లేదా అనే అంశాలపై కూడా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న చేపల మార్కెట్ ను పరిశీలించి, ఎప్పటిలోగా పూర్తిచేస్తారని గుత్తేదారుని ప్రశ్నించారు. నాణ్యతలో తేడా వస్తే చర్యలుంటాయని స్పష్టం చేశారు. మార్కెట్ నిర్మించి దుకాణాలు కేటాయించాక, మాంసం విక్రయదారులెవరూ రోడ్లపై అమ్మకాలు జరపడానికి వీల్లేదని ప్రత్తిపాటి సూచించారు. అధికారులు, నాయకులతో కలిసి క్షేత్రస్థాయికి వెళ్లిన ప్రత్తిపాటి. ఎక్కడికక్కడ ప్రజలతో మాట్లాడి, ప్రభుత్వం చేస్తున్న పనులు. అధికారులు, సిబ్బంది వ్యవహారశైలిపై ఆరాతీశారు. తాము కోరిన విధంగా రోడ్లు, డ్రైనేజ్ లనిర్మాణం చేపట్టడం లేదని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులున్నాయన్న ప్రజా ఫిర్యాదులపై ప్రత్తిపాటి, యంత్రాంగంపై అసహనం వ్యక్తంచేశారు. ప్రజలు అడిగారు..చేసేశాం.. పని అయిపోయిందనే నిర్లిప్త ధోరణిని ప్రతి ఒక్కరూ వీడాలన్నారు. నిత్యం ఎక్కడ ఏం పనులు జరుగుతున్నాయి.. నిర్దేశించిన ప్రమాణాలు, లక్ష్యాలకు అనుగుణంగా, ప్రజలకు ఇబ్బంది లేకుండా జరుగుతున్నాయా లేదా అని పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో పట్టణాభివృద్ధిపై అన్నివిభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ఆక్రమణలు తొలగించి.. అవసరమైన చోట దుకాణాలు నిర్మించండి.**

కళా మందిర్ కూడలిలోని ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ప్రత్తిపాటి.. తక్షణమే అక్కడి ఆక్రమణలు తొలగించి, మున్సిపాలిటీ పరిధిలో దుకాణ సముదాయం నిర్మించాలన్నారు. ఆ దుకాణాల్ని స్థానికులకే కేటాయించి, సజావుగా వ్యాపారాలు చేసుకునేలా చూడాలన్నారు.

**వాటర్ ట్యాంకును బాగు చేయించి, పరిసరాల్లో పార్కు నిర్మించండి**

ఏలూరు డొంకలోని వాటర్ ట్యాంకును పరిశీలించిన ప్రత్తిపాటి.. వెంటనే దాని చుట్టూఉన్న కంపచెట్లు, చెత్తచెదారం తొలగించి బాగుచేయాలన్నారు. పరిసరాల్లో ఒక మంచి పార్కు నిర్మించాలని, అవసరమైతే పట్టణవాసులకోసం ప్రత్యేక వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలు ఆడుకోవడానికి అవసరమైన క్రీడాపరికరాలు, సామగ్రిని కూడా అక్కడ అందుబాటులో ఉంచాలని ప్రత్తిపాటి సూచించారు. రాత్రి వేళల్లో వాటర్ ట్యాంకు పరిసరాల్లో పోలీస్ నిఘా పెంచాలని, ఆకతాయిలు.. మందుబాబులు ఆ పరిసరాల్లో కనిపించకుండా చూడాలన్నారు.

పట్టణంలోని మూడు ప్రధాన మతాల శ్మశానవాటికల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన స్వర్గపురి తరహాలోనే అన్ని శ్మశానవాటికల్ని పూర్తిస్థాయిలో అధునికీరించాలని, సకల హంగులతో మినీ ఉద్యానవనాల్లా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం కేస్ స్టడీగా తెనాలి, గుంటూరు, విజయవాడల్లో అత్యాధునికంగా నిర్మించిన శ్మశానవాటికల్ని పరిశీలించి, తదనుగుణంగా పట్టణంలోని బరియల్ గ్రౌండ్స్ ను అభివృద్ధి చేయాలన్నారు.

**ప్రత్యేక స్టేడియం.. ఆడిటోరియం నిర్మాణంపై దృష్టి పెట్టండి**

పట్టణ సమీపంలోని 52 ఎకరాల టిడ్కో సముదాయం నుంచి వాటర్ ట్యాంకు మార్గంలో కల 12 ఎకరాల ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలను మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. అందుకు అవసరమైన నిధుల్ని ప్రభుత్వం నుంచి తీసుకొచ్చేలా మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చొరవ చూపాలని ప్రత్తిపాటి సూచించారు. స్టేడియం నిర్మాణానికి సమాంతరంగా గతంలో ఆలోచన చేసిన ఆడిటోరియం నిర్మాణంపై కూడా యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా పట్టణ ప్రధాన కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేశ్ ల పేర్లతో తెలుగు సంస్కృతీ సంప్రదయాల్ని ప్రతిబింబించేలా స్వాగత ద్వారాల నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన నిధుల్ని కూడా ప్రభుత్వం నుంచి రాబట్టాలని ప్రత్తిపాటి సూచించారు.

**చెరువుల ఆధునికీకరణతోపాటు.. వాకింగ్ ట్రాక్ లు నిర్మించండి**

కెల్లంపల్లి వారి చెరువు, ఏలూరు డొంక నుంచి మానుకొండవారి పాలెం మార్గంలో డంప్ యార్డ్ పక్కనున్న మరో పెద్దచెరువును బాగుచేయాలని, పిచ్చిమొక్కలు తొలగించి, చెరువు కట్టల్ని పటిష్ఠపరిచి, వాటిపై వాకింగ్ ట్రాక్ లు నిర్మించాలని, సుందరీకరణకు అవసరమైన మంచి మొక్కలు నాటాలని ప్రత్తిపాటి ఆదేశించారు. అవకాశం ఉన్న చోట పట్టణంలోని ప్రధాన రోడ్ల మధ్యలో, రోడ్లకు ఇరువైపులా పచ్చదనం పెంచాలని, మొక్కల సంరక్షణ బాధ్యతను, ప్రజలు, ముఖ్యంగా వ్యాపారులకు అప్పగించాలని ప్రత్తిపాటి సూచించారు. పచ్చదనం.. పర్యావరణంలో భాగస్వాములయ్యే వారికి ప్రభుత్వరాయితీలు, ప్రోత్సాహకాలు అందించే ఆలోచన చేయాలన్నారు. పట్టణంలో ఎక్కడా ఓపెన్ డ్రైన్లు లేకుండా చూడాలని, మురుగునీరు, వర్షపు నీరు, బురద, చెత్త, ఇతర వ్యర్థాలు రోడ్లపై కనిపించడానికి వీల్లేదని, అపరిశుభ్రత, దుర్వాసనకు తావులేకుండా యంత్రాంగం ప్రతి వీధి, రోడ్డుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వచ్ఛాంద్ర-స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో చిలకలూరిపేట పట్టణం రాష్ట్రంలోనే ఉన్నతస్థానంలో ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. మురికివాడల్లో అవసరమైన చోట, ప్రజలు కోరినచోట మాత్రమే సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజల సంతృప్తిస్థాయి పెరిగేలా అభివృద్ధి ఉండాలి కానీ, ఏదో మొక్కుబడిగా ... వారు అడిగారు చేస్తున్నాం అన్నట్లు వ్యవహరిస్తే కుదరదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. మెయిన్ రోడ్ నుంచి క్యాంపు కార్యాలయం వెళ్లే మార్గంలో ఇప్పుడున్న సీసీ రోడ్డు, డ్రైన్ల ఎత్తు పెంచి, పునర్నిర్మించాలని, అవసరమైతే ఆ రోడ్డును బీ.వో.టీ పద్ధతిలో గుత్తేదారులకు అప్పగించాలని ప్రత్తిపాటి మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, డిఇ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు, మురకొండ మల్లిబాబు, అమరా రమాదేవి, అబ్దుల్లా, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని, ముఖ్యమంత్రుల భేటీతో రాష్ట్రానికి అదనపు ప్రయోజనాలు : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 11 (అఖండ భూమి న్యూస్):** ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల మర్యాదపూర్వక భేటీ ఒక చారిత్రాత్మక రాజకీయ సమావేశమనే చెప్పాలి. ఈ భేటీని రాజకీయ విశ్లేషకులు ఒక అసాధారణ ఊహాతీత రాజకీయ చర్యగా అభివర్ణిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ మైత్రీ సమావేశం కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, ప్రజల ఆకాంక్షలకు సాక్షిగా నిలుస్తుంది.గతంలో ప్రధానిగా ఉన్నప్పుడు వాజ్ పేయ్ కూడా అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పలు సందర్భాల్లో మిత్రపక్షాల నాయకులతో ఇలాంటి భేటీలు జరిపేవారు . నాడు పాలనా పరమైన, ప్రజహిత నిర్ణయాల్లో ఆయన విధిగా తమ మద్దతుదారుల ఆలోచనల్ని గౌరవించి, వారి అభిప్రాయాలకు విలువ నిచ్చేవారు. అదే తరహా సంస్కృతి, సత్సంబంధాలను నేడు మోదీ కొనసాగిస్తూ దేశ ప్రజాస్వామ్యానికి శుభ పరిణామం. సమాఖ్య ప్రభుత్వ వ్యవస్థలో ఈ తరహా సమావేశాలు పరస్పర సహకార, సామరస్య, స్నేహపూర్వక సంబంధాలను బలపరుస్తాయి. మోదీ, చంద్రబాబుల వ్యూహాత్మక భేటీ, సుదీర్ఘ చర్చలు రాష్ట్రాభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహృద్భావతకు నిదర్శనం.ఇద్దరు రాజకీయ దిగ్గజాల ప్రత్యేక ఆంతరంగిక సమావేశం.. తమ రాజకీయ ప్రత్యర్థులకు బలమైన సంకేతాలు పంపిందనే చెప్పాలి. ఈ సమావేశంతో ఎన్డీయే పక్షంలో నమ్మకమైన భాగస్వామిగా ఉన్న టీడీపీకి జాతీయస్థాయిలో మరింత ప్రాధాన్యత, ప్రత్యేక గుర్తింపు తో పాటు అదనపు ప్రయోజనాలు లభిస్తాయి. రాష్ట్రానికి నిధుల మంజూరు.. ప్రాజెక్టులు, పరిశ్రమల కేటాయింపు.. ప్రధాన నిర్ణయాల కార్యాచరణలో మరింత వేగం, పారదర్శకత, జవాబుదారీతనం, పెరుగుతాయి." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అమెరికాలో స్థిరపడిన భృగుమళ్ళ వందన దంపతులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో అన్నదానం





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 11 (అఖండ భూమి న్యూస్):** అమెరికాలో నివసిస్తున్న భృగుమళ్ళ వందన దంపతులు తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు గుండా విశ్వేశ్వరావు రత్నశ్రీ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మే 10వ తేదీ పురస్కరించుకుని జగ్గంపేట గోకవరం రోడ్డు లోని ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో సోమవారం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు (కొండబాబు) మాధురి రత్న ఆండాళ్ దంపతులుముఖ్యఅతిథిలుగా పాల్గొని, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ విదేశాల్లో స్థిరపడినా తమ మాతృభూమి పట్ల, సమాజం పట్ల ఉన్న బాధ్యతను మరువకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, తల్లిదండ్రుల పేరిట అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా పాల్గొన్న వారు పేర్కొన్నారు. భృగుమళ్ళ వందన దంపతులు తమ తల్లిదండ్రుల స్మృతికి చిరస్థాయిగా నిలిచేలా సేవామార్గాన్ని ఎంచుకోవడం సమాజానికి ఆదర్శప్రాయమని హాజరైన వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి బంగారాజు, బొండా వీర సత్య, వి నాగసత్య, వెంట్రా ప్రగడ రాధాకృష్ణారావు, మానేపల్లి సాయి, కొత్త ప్రసాద్, కొత్త నాగ పండు, కొత్త కుమార్, ముమ్మిడివరపు సురేష్, కొత్త రాజబ్బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జనతా వారధి కార్యక్రమం

ప్రజా సమస్యల పరిష్కారమే బీజేపీ లక్ష్యం.హోసూరు బ్రహ్మయ్య



**పత్తికొండ మే 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా జనతా వారిది భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పత్తికొండ ఆ ర్డీవో కార్యాలయ ఆవరణంలో "జనతా వారధి" కార్యక్రమం నిర్వహించారు ప్రజ ల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కా రం చేయించడమే ఈ కార్యక్రమం ము ఖ్య ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనతా వారధి జిల్లా కన్వీనర్ హుస్సేన్ అప్ప యాదవ్, ఆలూరు అసెంబ్లీ కో-క న్వీనర్ చిప్పగిరి తిమ్మప్ప,పత్తికొండ అ సెంబ్లీ జనతా వారిది కో-కన్వీనర్ బీజే పీ అధికార ప్రతినిధి హోసూరు బ్రహ్మ య్య హాజరయ్యారు.ఈ సందర్భంగా బీ జేపీ జిల్లా అధికార ప్రతినిధి హోసూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర అధ్య క్షుడు పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ హె డ్క్వార్టర్‌లో జనతా వారధి కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజ లు,ప్రభుత్వ అధికారుల మధ్య వారధి గా భారతీయ జనతా పార్టీ పనిచేస్తోం దని అన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు,రోడ్లు,పెన్షన్లు,రేషన్,రెవెన్యూ,ఆరోగ్య సేవలు,అంగన్వాడీ సమస్యలు తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరం తరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు ప్రజాసమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి పరిష్కా ర చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గా నికి సంబంధించిన పలు ప్రజా సమస్య లపై ఇంచార్జ్ ఆర్డీవో గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. బీజేపీ ప్రజల పక్షాన ఎల్లప్పుడూ పోరాటం చేస్తూ సా మాన్య ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని నా యకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ స భ్యులు దండి మల్లికార్జున.స్టేట్ కౌన్సి లింగ్ మెంబర్,పూనామల్లికార్జున, మం డల అధ్యక్షులు కరణం నరేష్,మల్లికార్జ న. వీరేష్,బి గోరంట్ల.చంద్రన్న,గోపాల్, ర విచంద్ర,భగవాన్ రావు,లక్ష్మణస్వామి, అడ్వకేట్ నాగేష్,సీసీ రంగన్న,సురేంద్ర, మనోహర్ చౌదరి,పందికోన గోపాల్, చం ద్రశేఖర్,శంకర్,బాబు,శ్రీధర్ గౌడ్ కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి : సీఐ లక్ష్మణరావు



**జి.మాడుగుల, మే 11 (అఖండ భూమి న్యూస్):** మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, గంజాయి నిర్మూలనపై గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం సింగర్భ పంచాయతీ పరిధిలోని కంబలుబయలు, చేపల్లె గ్రామాల్లో ఎస్ఐ సాయిరాం పడాల్, ఏపీఎస్పీ సిబ్బందితో కలిసి అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. గంజాయి వినియోగం, రవాణా యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు నమ్మి వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్‌కు ప్రజలు స్పందించి తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శరవేగంగా నాతవరం తాండవ రహదారి పనులు వేగవంతం

**రూ.3.50 కోట్లతో అభివృద్ధి**

**పనులను పరిశీలించిన జనసేన నర్సీపట్నం ఇన్చార్జి సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ**



**నాతవరం మే 11 (అఖండ భూమి న్యూస్):** నాతవరం నుంచి తాండవకు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సోమవారం జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ఈ రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నాతవరం--తాండవ రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గుంతలతో నిండిపోయిన రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారని పేర్కొన్నారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వం ఈ రహదారిని పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ తీసుకుని రూ.3.50 కోట్ల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తోందని, దాని ఫలితంగానే ఈ రహదారి నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఈ పనులు తొలి దశకు చేరుకున్నాయని, నాణ్యతకు ఎక్కడా రాజీపడకుండా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. తాండవ ప్రాజెక్ట్ ప్రాంతానికి ఈ రహదారి కీలకమైందని, రోడ్డు పూర్తయితే రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతమిస్తుందని అభిప్రాయపడ్డారు. రహదారి నిర్మాణం ప్రారంభమైన తర్వాత స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఎస్. శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాయకులు గుడివాడ కృష్ణ, మాజీ ఎంపీటీసీ శివలంక మల్లేశ్వరరావు, ప్రవీణ్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# 12న హనుమజ్జయంతి



**శ్రీశైలం మే 11 (అఖండ భూమి న్యూస్):** వైశాఖ బహుళ దశమిని పురస్కరించుకుని మే 12న పాతాళగంగ మార్గంలోని శ్రీ భక్తాంజనేయ స్వామివారి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవం నిర్వహించబడుతుంది. మే, 12వ తేదీ ఉదయం 9.00 గంటలకు వేదపండితులు, అర్చక స్వాములు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ముందుగా జయంత్యోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. తరువాత శ్రీ భక్తాంజనేయస్వామిరికి శ్రీమన్యుసూక్త పారాయణ సహిత అభిషేకము, నాగవల్లి దళార్చన, పుష్పార్చన, నీరాజన మంత్రపుష్పములు నిర్వహించబడుతాయి.

# పదో తరగతి విద్యార్థుల విజయమే లక్ష్యం

**కోచింగ్ కేంద్రాలను సందర్శించిన పాడేరు డీడీ పరిమళ**



**జి.మాడుగుల, మే 11 (అఖండ భూమి న్యూస్):** పదో తరగతిలో అనుత్తీర్ణులైన విద్యార్థులు ఈసారి తప్పకుండా ఉత్తీర్ణులు కావాలని పాడేరు డీడీ పరిమళ అన్నారు. ఇందుకోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కేంద్రాలను సోమవారం ఆమె సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు భయం లేకుండా చదువుపై దృష్టి పెట్టాలని, ప్రతిరోజూ పునశ్చరణ చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయుల హాజరు తప్పనిసరిగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించి, ఉపాధ్యాయులతో సమావేశమై బోధన విధానాలపై చర్చించారు. విద్యార్థుల సందేహాలను వెంటనే నివృత్తి చేసి వారికి ఆత్మవిశ్వాసం కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# మహిళల భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి :సీఐ లక్ష్మణరావు



**జి.మాడుగుల, మే 11 (అఖండ భూమి న్యూస్):** మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, గంజాయి నిర్మూలనపై గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం సింగర్భ పంచాయతీ పరిధిలోని కంబలుబయలు, చేపల్లె గ్రామాల్లో ఎస్ఐ సాయిరాం పడాల్, ఏపీఎస్పీ సిబ్బందితో కలిసి అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. గంజాయి వినియోగం, రవాణా యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు నమ్మి వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్‌కు ప్రజలు స్పందించి తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతోనే మండలాభివృది

**రోడ్డు ప్రమాదాలు, గంజాయి నివారణకు కృషి చెయ్యాలి**





**జి.మాడుగుల, మే 11 (అఖండ భూమి న్యూస్):** అధికారులు, ప్రజా ప్రతినిధులు మండలాన్ని అభివృధి చేసుకోవాలని ఎంపీపీ అప్పలరాజు తెలిపారు. జి.మాడుగుల మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు వారి వారి శాఖలకు సంబంధించి పథకాలు వివరాలు, అభివృధి, సంక్షేమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక అధికారులు చొరవ చూపాలని తెలిపారు. వ్యవసాయ శాఖ తరపున విత్తనాలు సకాలంలో పంపిణీ చేయాలని తెలిపారు. సీజన్ ముగిసిన తరువాత ఇస్తే రైతులకు ఉపయోగం ఉండదన్నారు. జన్మన్ గృహాలు బకాయిలు అందజేయాలని, నిర్మాణ పనులు ముందుకు సాగే విధంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు ముందుకు వెళ్లాలని తెలిపారు. జి.మాడుగుల సర్కిల్ సీఐ లక్ష్మణరావు మాట్లాడుతూ మహిళా రక్షణకు అందరూ కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాతో పాటు జైలుకు పంపుతామని హెచ్చరించారు. గంజాయి రవాణా చట్టరీత్య నేరమని, రావణా చేసి జీవితం నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీడీవో దేవిడ్ రాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల ఉర్దూ అకాడమీ లో పుస్తకాలు పంపిణీ



**మాచవరం మే 11 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో చైర్మన్ మహమ్మద్ ఫరూక్ సుబ్లి ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పట్టణంలో గల ఏపీ స్టేట్ ఉర్దూ అకాడమీ కంప్యూటర్ మరియు లైబ్రరీ సెంటర్ ఆధ్వర్యంలో "ఆవో ఉర్దూ సిఖే" కార్యక్రమం స్థానిక మదరస అసరా ఫుల్ ఉలూమ్ ట్రస్ట్ లో సోమవారం పుస్తక పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఉర్దూ అకాడమీ ఉద్యోగులు మరియు మదరసా ముఫ్తీ షేక్ అబ్దుల్ సలాం, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మరియు పట్టణ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ బాబావలి, టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముజీబ్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, 20వ వార్డు అధ్యక్షులు షేక్ సైదా, టిడిపి సీనియర్ నాయకులు షేక్ వాచర్ బుడే, సీనియర్ నాయకులు షేక్ ఫరీద్ మేస్త్రి, యూత్ నాయకులు షేక్ ఫయాజ్ రెహమాన్, పట్టణ కార్పెంటర్ వర్కర్స్ అధ్యక్షులు షేక్ ముస్తఫా, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం పునర్నిర్మాణానికి 66.66 లక్షల మంజూరు





**శంఖవరం మే 11 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలో గల అతి పురాతనమైన శ్రీ సీతారామస్వామి వారి ఆలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో పునర్మిర్మాణానికి రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ 66లక్షల 66 వేల రూపాయుల నిధులు మంజూరు చేసిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు పర్వత సురేష్ తెలిపారు. మండల కేంద్రం శంఖవరంలోని పర్వత సురేష్ గృహంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శంఖవరంలో అతి పురాతనమైన ఆలయంగా, భూ సంపదలు కలిగిన దేవాలయంగా, ఈ ప్రాంతంలో ఎన్నో వివాహాలు జరిగిన ఆలయంగా పేరొందిన శ్రీ సీతారామస్వామి వారి ఆలయం నేడు నిరాధారణకు గురయ్యింది. అయినప్పటికీ ఈ ఆలయం గత పాలకుల పాలనలోనే జీర్ణావస్థకు చేరుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఆలయం పరిస్థితులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దృష్టికి తీసుకువెళ్ళగానే ఆమె స్పందించి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో మాట్లాడి నిధులు మంజూరుకు కృషి చేసారన్నారు. ఆలయం నిర్మాణానికి 80లక్షల రూపాయుల నిధులు అవసరం కాగా, వీటిలో ప్రజా విరాళంగా 13లక్షల 34వేల రూపాయులు సమకూర్చవలసి ఉందని, మిగిలిన 66లక్షల 66వేల రూపాయులు నిధులను దేవాదాయ శాఖ మంజూరు చేస్తూ ఆ శాఖ కమీషనర్ కె రామచంద్రమోహన్ ఉత్తర్వులు ఇచ్చినట్లు పర్వత సురేష్ పేర్కొన్నారు. ఈ ఆలయం పునర్నిర్మాణానికి శంఖవరం ప్రజలు, ముఖ్యంగా ఆర్యవైశ్యులతో కమిటీని త్వరలోనే నియమిస్తామని, రాజకీయాలకు అతీతంగా అందరి భాగస్వామ్యంతో సుందరంగా నిర్మాణం పూర్తి చేసేందుకు గ్రామస్తులు, దాతలు ముందుకు రావాలని సురేష్ అన్నారు. సమావేశంలో పార్టీ అబ్జర్వర్, పిఠాపురం మండలం మాజీ జెడ్పీటిసి బర్ల అప్పారావు, టిడిపి నేతలు బొర్రా వరప్రసాద్, బైరా శ్రీరామ్మూర్తి, బొర్రా లచ్చుబాబు, ఆర్యవైశ్యులు బొండా జగదీష్, కుసుమంచి కృష్ణారావు, రంగా వీరబాబు, కుసుమంచి సీతారామాంజనేయులు, కంచర్ల రాయులు గుప్త, బొండా నగేష్, కులుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాచవరంలో శరవేగంగా కొనసాగుతున్న జనాభా గణన కార్యక్రమం



**మాచవరం మే 11 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో జనాభా గణన 2027 కార్యక్రమం శరవేగంగా కొనసాగుతుందని మాచవరం మండలం తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూపర్వైజర్ సివిల్ సప్లై డిటి కీర్తి సుధా స్రవంతి సోమవారం తెలిపారు. ఈనెల 1వ తేదీ నుండి ఎనిమినేటర్లు ప్రతి ఇంటికి తిరుగుతూ ఇంటికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి మొబైల్ లో ఆన్లైన్ చేస్తున్నారు మరికొందరు స్వీయ ఘనం చేసుకున్న వారి కోడ్ నెంబర్ ద్వారా వారి యొక్క వివరాలను నమోదు చేసుకుంటున్నారు ఈనెలఖరి కల్లా పూర్తిస్థాయిలో అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు సంబంధిత అధికారులకు సూచించారు. మీరు తెలియజేసిన వివరాలు గోప్యంగా ఉంటాయని ఎవరు ఇబ్బంది పడాల్సిన పనిలేదని పూర్తి సమాచారాన్ని ఎనిమినేటర్లు అందజేయాలన్నారు

# పని కోరిన ప్రతీ కుటుంబానికి ఉపాధి కల్పిస్తాం

**ఉపాధిహామీ పనులు తనిఖీ చేసిన ఏపీఓ**

**ఏపీవో ఎండ్లూరి సుజాత**



**త్రిపురాంతకం మే 11 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని జి ఉమ్మడివరం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం ఏపీవో ఎండ్లూరి సుజాత ఆకస్మిక తనిఖీ చేశారు. చెరువుల పూడికతీత, కందకాలు తవ్వడం వంటి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని చెప్పారు. ప్రతి కూలీ తన జాబ్ కార్డు ద్వారా మాత్రమే పని చేయాలని సూచించారు. కూలీల పనికి తగ్గట్లు రోజు వారీ కూలీ రూ.307 అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పనులు ఉదయం 5 గంటల నుంచి 9 గంట లలోపు పూర్తిచేయాలన్నారు. కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు, త్రాగునీరు,నీడకోసం టెంట్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. ఆమె వెంట ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చేర్పించాలి

**తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ పిలుపు.**



**మార్కాపురం మే 11 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య డిజిటల్ క్లాస్ రూమ్స్ ఇంగ్లీష్ మీడియం ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం వంటి అనేక కార్యక్రమాలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాణించాలని ఆమె విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.

# రైతన్నల భూ హక్కులకు పూర్తి రక్షణ కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యే యం .ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్



**పత్తికొండ మే 11 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మండలం చక్రాల గ్రామంలో రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను సోమవారం రైతులకు పంపిణీ చేసిన పత్తికొండ శాసనసభ సభ్యులు కేఈ. శ్యాం కుమార్ రైతుల భూ హక్కులకు పూర్తి రక్షణ కల్పించడమే కూటమి ప్ర భుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ.శ్యాం కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ రికార్డుల్లో చోటుచే సుకున్న తప్పులను సరిదిద్దుతూ, పూర్తి పారదర్శకతతో కూటమి ప్రభుత్వం రా జముద్రతో కూడిన నూతన పాస్ పుస్త కాలను రైతులకు అందజేస్తోందన్నారు. వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వివరాల ఆ ధారంగానే ఎటువంటి పొరపాట్లు లేకుం డా పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతుం దని తెలిపారు.రైతుల ఇళ్ల వద్దకే రెవె న్యూ అధికారులు వెళ్లి పాస్ పుస్తకాల ను అందజేస్తారని,పంపిణీ సమయంలో రైతుల వేలిముద్ర తప్పనిసరిగా తీసుకో వాలని అధికారులకు ఆదేశించినట్లు వె ల్లడించారు.గత ప్రభుత్వ కాలంలో నిర్వ హించిన రీసర్వే ప్రక్రియ కారణంగా రైతు లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూ హక్కు పత్రాలపై రాజకీయ నాయ కుల ఫోటోలు ముద్రించడం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. ఇప్పుడు మాత్రం కూటమి ప్రభుత్వం రైతుల గౌరవాన్ని కాపాడుతూ,రాజ ముద్ర,క్యూఆర్ కోడ్‌తో కూడిన భద్రతా ప్రమాణాలున్న పాస్ పుస్తకాలను అంద జేస్తోందని స్పష్టం చేశారు.ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి గా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంద న్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర పున ర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతు న్నామని, గ్రామాల అభివృద్ధే రాష్ట్రాభి వృద్ధికి పునాది అని తెలిపారు. 2026 సంవత్సరం రాష్ట్రానికి సుభిక్షాన్ని తీసు కురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు,టీడీపీ నా యకులు,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు,రైతులు రెవె న్యూ అధికారులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనుల సమస్యలపై స్పందించిన మార్కాపురం జిల్లా కలెక్టర్. సన్మానించిన ఆదివాసి చెంచు గిరిజన మహిళలు



**మార్కాపురం, శ్రీశైలం మే 11 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ప్రజాస్పందన సందర్భంగా జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్. ను ఆదివాసి చెంచు గిరిజన మహిళలు కుడుముల వెంకటమ్మ బయమ్మలు. కలెక్టర్ కి ఇష్టకామేశ్వరి అమ్మవారి ఫోటో తోపాటు చీర కుంకుమ గాజులు. శాలువతో సత్కరించారు అనంతరం వారి వినతి పత్రం ఇచ్చి సమస్యలను గిరిజన మహిళలు వారి సమస్యలను వివరిస్తూ ఇష్టకామేశ్వరి దేవాలయం దగ్గర మరియు నక్కంటి చెంచు గిరిజన ఈ రెండు గూడాలలో ఎన్నో దశాబ్ద కాలం నుండి పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నామని ఎక్కడైతే. మేమున్టున్న వద్ద అడవి హక్కుల చట్టం క్రింద ఇంటి పట్టాలు మంజూరు చేయాలని. మార్కాపురం డి.ఎఫ్.ఓ కి వినతి పత్రం ఇచ్చామని ఆయన స్పందించి చెంచు గిరిజనులైన మీరు ఎక్కడ ఎక్కడైతే నివసిస్తున్నారో అక్కడ అడివి హక్కుల చట్ట ప్రకారం ఇంటి పట్టాలు ఇస్తామని అయితే ఆర్డీఓ ఒక డేటు ఇస్తే మేము ఐటీడీఏ రెవిన్యూ . కలిసి తీర్మానం చేసి పట్టాలి స్తామని కలెక్టర్ కి చెంచు గిరిజన మహిళలు వివరించారు స్పందించిన కలెక్టర్ జాయింట్ కలెక్టర్ తక్షణమే డిఎఫ్ఓ అధికారులతో మాట్లాడుతామని మీ సమస్యలు పరిష్కరిస్తామని వారికి తెలిపారు కలెక్టర్ ని కలిసిన వారిలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం టీటీడీఏ ప్రెసిడెంట్ కుడుముల చిన్నోడు వీరయ్య. చెంచు గిరిజన మహిళలు పాల్గొన్నారు

# నేతన్నకు భరోసాగా నిలిచిన కూటమి ప్రభుత్వం మాజీ ఎంపీటీసీ డాక్టర్ నరసింహారావు



**మాచవరం మే 11 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పద్మశాలి సంఘం నాయకులు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ డాక్టర్ నరసింహ రావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగానే 2025 జాతీయ చేనేత కార్మిక దినోత్సవ నిర్వహించి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నేతన్నకు భరోసాగా నిలిచిందన్నారు అలాగే ప్రతి సంవత్సరం నూతనకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందజేస్తుందన్నారు అలాగే 55నట్లు కూడా ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేసిందన్నారు ఇందులో భాగంగానే మాచవరంలో 12 మందికి ఉచిత విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేశారని దీనిపై పద్మశాలి సంఘం చేనేత నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమంలో నిర్వహించారన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు జోహార్ ఎన్టీఆర్ జై చంద్రబాబు జై పవన్ కళ్యాణ్ జై యరపతినేని అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కొల్లి కృష్ణమూర్తి పుసులూరి రామయ్య. ఏదుల శ్రీనివాసరావు సాముల వెంకటేశ్వర్లు దామెర్ల రామారావు పులిపాటి చిన్న భాస్కరరావు వంగర కోటయ్య వెంకటేశ్వర్లు కోటయ్య శ్రీనివాసరావు సిహెచ్ నరసింహారావు పలువురు పద్మశాలి సంఘం నేతలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు


# ఏలేశ్వరం 20వ వార్డులో ఘనంగా పిఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు





**ఏలేశ్వరం, మే 11 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మున్సిపాలిటీ స్థానిక 20వ వార్డులో నిర్వహించిన పిఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేతలు,రన్నర్స్ జట్లకు ఘనంగా బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలేశ్వరం టౌన్ టిడిపి యువ నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ మరియు మూది నారాయణస్వామి హాజరై క్రీడాకారులను అభినందించారు.టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్వారీ పేట కింగ్స్ జట్టుకు ట్రోఫీ అందజేయగా,రన్నర్స్‌గా నిలిచిన క్రేజీ బాయ్స్ జట్టును సన్మానించారు.అలాగే టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందించి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని,క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎండగుండి నాగబాబు,రాయుడు చిన్నా , కోణాల వెంకటరమణ,జుత్తుల శ్రీను,ఎర్ర బాలకృష్ణ,శశి స్వామి, దండగల గంగరాజు,సామంతుల రాంబాబు,శంకాని బాబ్జి,మాస రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు.. తులం ఎంత ఉందంటే..



గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ.. స్వల్పంగా పెరుగుతూ వచ్చాయి.. వాస్తవానికి అంతర్జాతీయ పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి. 20 మే 2025 మంగళవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.95,520 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,560 గా ఉంది. వెండి కిలో ధర రూ.98,100 లుగా ఉంది. తులం బంగారంపై రూ.10, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,710, 24 క్యారెట్ల ధర రూ.95,670 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల రేటు రూ.95,520 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కాకినాడ ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం



**కాకినాడ, మే 11 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కాకినాడ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 22 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్-1, ట్రాఫిక్-2 పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో పట్టుబడిన వారిని కాకినాడ 3వ స్పెషల్ జ్యుడీషియల్ ×× క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి చింతా నాగేంద్రరావు 6 మందికి జైలు శిక్ష విధించారు.ఇందులో మూడు కేసుల్లో మూడు రోజుల చొప్పున,ఒక కేసులో రెండు రోజులు,మరో రెండు కేసుల్లో ఒక్క రోజు చొప్పున జైలు శిక్ష ఖరారు చేశారు.మిగిలిన 16 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.1.60 లక్షల జరిమానా విధించారు.ట్రాఫిక్-1 పరిధిలో 10 కేసులు, ట్రాఫిక్-2 పరిధిలో 12 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# చిట్టింపాడు జంక్షన్‌లో పట్టుబడ్డ నాటు సారా

-తనిఖీల్లో పట్టుబడ్డ చీడిగుమ్మల వ్యక్తి; 14 రోజుల రిమాండ్ విధింపు

-అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతాం: ఎస్ఐ పి. రామారావు హెచ్చరిక



గొలుగొండ మండలంలోని జోగంపేట గ్రామం సమీపంలో గల చిట్టింపాడు జంక్షన్ వద్ద సోమవారం ఉదయం పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అక్రమ నాటు సారా కలకలం రేపింది. ఈ తనిఖీల్లో సుమారు 5 లీటర్ల నాటు సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, చీడిగుమ్మల గ్రామానికి చెందిన ఓలంపర్తి రాజు (33) అనుమానాస్పదంగా కనిపించాడు. అతనిని సోదా చేయగా, అక్రమంగా తరలిస్తున్న 5 లీటర్ల నాటు సారా బయటపడింది. దీంతో పోలీసులు సారాను స్వాధీనం చేసుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ఎస్ఐ పి. రామారావు మాట్లాడుతూ .. నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ వివరించారు. మండలంలో అక్రమ మద్యం తయారీ, రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి



**యర్రగొండపాలెం మే 11 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, 15వ తేదీ ఉమ్మడి వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మార్కాపురం జిల్లా కార్యదర్శి జిపి రామారావు అన్నారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం యర్రగొండపాలెం నియోజకవర్గ సమావేశం సీపీఐ కార్యాలయం లో నక్కా తిరుపతయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు నిధులు కోత పెడుతూ చట్టాన్ని పేరు మారుస్తూ విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ కూలీలు గ్రామీణ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె వి కృష్ణ గౌడ్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ దేశంలో 80 శాతం ఉన్న గ్రామీణ వ్యవసాయ కూలీలు వలసలు వెళ్ళకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ పథకాన్ని ఎత్తివేయడానికి విబిజి రాంజీ నూతన చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని మోడీ విధానాలను వ్యతిరేకించాలని ఉపాధి చట్టాన్ని అమలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, 15వ తేదీ జరుగు దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక కౌలు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ యర్రగొండపాలెం మండల కార్యదర్శి సాంబశివరావు, పూర్ణ కంటి తిరుమలయ్య పాల్గొని ప్రసంగించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం యర్రగొండపాలెం నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా వై తిరుమలయ్య, కార్యదర్శిగా నక్కా తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శిగా షేక్ ఖాసిం, కోశాధికారిగా ఎం. సాంబశివరావు, కమిటీ సభ్యులుగా ఎం వెంకటేశ్వర్లు, సిహెచ్ వీరయ్య, వల్లెం వెంకట సుబ్బయ్య, నక్కా గురవయ్య, ఎం.పెద యోగయ్య, గోరంట్ల రవణమ్మ, రంగం లక్ష్మమ్మ, లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# టీ తాగే డబ్బులు పొదుపు చేస్తే చాలు.. రూ.3 లక్షల రాబడి పొందవచ్చు! ఎలాగంటే..?













సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడపిల్లల భవిష్యత్తును ప్రకాశవంతం చేయవచ్చు. నెలకు రూ.500 పొదుపు చేయడం ద్వారా, 15 సంవత్సరాలలో లక్షల రూపాయలు సంపాదించవచ్చు. సుకన్య సమృద్ధి యోజనలో నెలకు రూ.500 లేదా రూ.1000 పెట్టుబడి పెట్టడం ద్వారా, 21 సంవత్సరాల తర్వాత లక్షల్లో రిటర్న్స్ పొందవచ్చు. చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ, డబ్బులను పొదుపు చేయలేరు. అందుకే మంత్ ఎండ్ వచ్చేసరికి చిన్ని చిన్న అప్పులు చేయడం, ఏదైనా పెద్ద అవసరమో, అపదో వస్తే.. పెద్ద మొత్తంలో అప్పులు చేయడం లాంటివి చేస్తుంటారు. కానీ, పొదుపు చేస్తే అలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ పొదుపు చిన్న మొత్తంలో అయినా సరే.. కచ్చితంగా అవసరానికి అక్కరకు వస్తుంది. పెద్దగా ఏం అవసరం లేదు.. చాలా మందికి రోజు టీ తాగే అలవాటు ఉంటుంది. చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ, డబ్బులను పొదుపు చేయలేరు. అందుకే మంత్ ఎండ్ వచ్చేసరికి చిన్ని చిన్న అప్పులు చేయడం, ఏదైనా పెద్ద అవసరమో, అపదో వస్తే.. పెద్ద మొత్తంలో అప్పులు చేయడం లాంటివి చేస్తుంటారు. కానీ, పొదుపు చేస్తే అలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ పొదుపు చిన్న మొత్తంలో అయినా సరే.. కచ్చితంగా అవసరానికి అక్కరకు వస్తుంది. పెద్దగా ఏం అవసరం లేదు.. చాలా మందికి రోజు టీ తాగే అలవాటు ఉంటుంది.

1 / 5

ఇంట్లో తాగినా కూడా బయటికి వెళ్లిన సమయంలోనో, ఆఫీస్ నుంచి అలా కాసేపు బయటికి వెళ్తేనో.. బయట టీ షాపుల్లో కూడా తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో చిన్న చిన్న బడ్డి కొట్లలతో కూడా టీ మినిమమ్ రూ.10 నుంచి రూ.20 మధ్య ఉంది. సరే.. యావరేజ్‌గా ఓ రూ.15 అనుకోండి. రోజుకు ఒకసారి బయట టీ తాగితే నెలకు రూ.450 అవుతుంది. దానికి ఇంకో రూ.50 కలిపి.. ఆ డబ్బుని పొదుపు చేస్తే చాలు రూ.3 లక్షలు తిరిగి పొందవచ్చు. అది ఎలాగో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం.. ఇంట్లో తాగినా కూడా బయటికి వెళ్లిన సమయంలోనో, ఆఫీస్ నుంచి అలా కాసేపు బయటికి వెళ్తేనో.. బయట టీ షాపుల్లో కూడా తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో చిన్న చిన్న బడ్డి కొట్లలతో కూడా టీ మినిమమ్ రూ.10 నుంచి రూ.20 మధ్య ఉంది. సరే.. యావరేజ్‌గా ఓ రూ.15 అనుకోండి. రోజుకు ఒకసారి బయట టీ తాగితే నెలకు రూ.450 అవుతుంది. దానికి ఇంకో రూ.50 కలిపి.. ఆ డబ్బుని పొదుపు చేస్తే చాలు రూ.3 లక్షలు తిరిగి పొందవచ్చు. అది ఎలాగో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం..

2 / 5

సుకన్య సమృద్ధి యోజన.. ఈ స్కీమ్ గురించి వినే ఉంటారు. ఆడ పిల్లల చదువు, పెళ్లి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం. ఇందులో నెలకు కేవలం రూ.500 పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్స్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. సుకన్య సమృద్ధి యోజన మెచ్యూరిటీ సమయం 21 ఏళ్లు ఉంటుంది. అయితే అమ్మాయికి 18 ఏళ్లు వచ్చాక చదువు కోసం కొంత మొత్తంలో డబ్బు తీసుకోవచ్చు. పూర్తి మొత్తం తీసుకోవాలంటే మాత్రం 21 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిందే. సుకన్య సమృద్ధి యోజన.. ఈ స్కీమ్ గురించి వినే ఉంటారు. ఆడ పిల్లల చదువు, పెళ్లి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం. ఇందులో నెలకు కేవలం రూ.500 పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్స్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. సుకన్య సమృద్ధి యోజన మెచ్యూరిటీ సమయం 21 ఏళ్లు ఉంటుంది. అయితే అమ్మాయికి 18 ఏళ్లు వచ్చాక చదువు కోసం కొంత మొత్తంలో డబ్బు తీసుకోవచ్చు. పూర్తి మొత్తం తీసుకోవాలంటే మాత్రం 21 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిందే.

3 / 5 సుకన్య సమృద్ధి పాలసీ కింద పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. దీనికి అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, పాన్ కార్డ్ అవసరం. ఇందులో మీరు నెలకు రూ. 500 పెట్టుబడి పెడుతూ.. 15 ఏళ్లు కొనసాగిస్తే.. రూ.90 వేలు జమ అవుతుంది. దీనిపై రూ.1,87,103 వడ్డీ లభిస్తుంది. పథకం మెచ్యూరిటీ అనంతరం మీకు రూ.?2,77,103 లభిస్తుంది. ఇలా మీరు వడ్డీ రూపంలోనే ఏకంగా సుమారు రూ.2 లక్షలు సొంతం చేసుకోవచ్చు సుకన్య సమృద్ధి పాలసీ కింద పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. దీనికి అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, పాన్ కార్డ్ అవసరం. ఇందులో మీరు నెలకు రూ. 500 పెట్టుబడి పెడుతూ.. 15 ఏళ్లు కొనసాగిస్తే.. రూ.90 వేలు జమ అవుతుంది. దీనిపై రూ.1,87,103 వడ్డీ లభిస్తుంది. పథకం మెచ్యూరిటీ అనంతరం మీకు రూ.?2,77,103 లభిస్తుంది. ఇలా మీరు వడ్డీ రూపంలోనే ఏకంగా సుమారు రూ.2 లక్షలు సొంతం చేసుకోవచ్చు.


4 / 5

ఒకవేళ మీరు ఈ పథకంలో నెలకు రూ.1000 పెడితే 15 ఏళ్లలో ?1.80 లక్షలు జమ అవుతుంది. దానిపై ?3,74,206 వడ్డీ. మొత్తం ?5,54,206 వస్తుంది. ఈ పథకంలో ఏటా కనీసం రూ.250 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాలు తెరవవచ్చు. కవలలు ఉంటే ఎక్కువ ఖాతాలు తెరవవచ్చు. రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది. ఒకవేళ మీరు ఈ పథకంలో నెలకు రూ.1000 పెడితే 15 ఏళ్లలో ?1.80 లక్షలు జమ అవుతుంది. దానిపై ?3,74,206 వడ్డీ. మొత్తం ?5,54,206 వస్తుంది. ఈ పథకంలో ఏటా కనీసం రూ.250 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాలు తెరవవచ్చు. కవలలు ఉంటే ఎక్కువ ఖాతాలు తెరవవచ్చు. రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది.

## యానం పోలీసు అధికారులు మానసికంగా వేధిస్తున్నారని

# సెల్ టవర్ ఎక్కి ఆత్మా హత్యానికి పాల్పడ్డ యం.డి ఆలీషా





**యానం మే 11 (అఖండ భూమి న్యూస్):** పోలీసుల అసలు పని రాజకీయాలకు కాదు ప్రజల రక్షణకు మరియు చట్ట పరిరక్షణ కొరకు పనిచేయాలి పోలీసు ల బాధ్యత ప్రజల భద్రత చట్టఅమలు మరియు శాంతి భద్రతలను కాపాడటం పోలీసులపని కానీ దీనికి భిన్నంగా యానం నియోజవర్గంలో పోలీసు అధికారులు ప్రవర్తిస్తున్నారా??? రాజకీయ నాయకులకు అనుకూలంగా పనిచేస్తున్నారా??? పోలీసులు వేధిస్తున్నారని అదేవిధంగా తనవద్దనుంచి తీసుకున్న సెల్ ఫోన్ తిరిగి ఇవ్వడం కుండా ఏడిపిస్తున్నారని ఆరోపిస్తూ సెల్ టవర్ ఎక్కి యానాంలో ఓ వ్యక్తి ఆత్మహత్యా యత్నం చేసుకుంటానని ఘటన సంచలనం రేపింది... సోషల్ మీడియాలో గత జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అభ్యంతరకర పోస్టు షేర్ చేసాడనే అభియోగంతో పట్టణపరిధిలో ఎం.డి అహ్మద్ అలీషా అనే వ్యక్తి కి సంబంధించి సెల్ ఫోన్ ని యానాం పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశారు...అయితే అతనిని రోజూ పోలీస్ స్టేషన్ కి పిలవడం సాయంత్రం వెళ్ళిపొమ్మని చెప్పడం ఇలా వారం రోజులనుంచి జరుగుతుంది... తననుంచి తీసుకున్న మొబైల్ ఫోన్ తిరిగి ఇవ్వాలంటూ పోలీసు అధికారులను బ్రతిమాలుతున్నా దానిని ఇవ్వక పోవడంతో సోమవారం మధ్యాహ్నం యానాం సిద్ధార్థనగర్ లో ఉన్న సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు.. దీంతో హతాత్ పరిణామంతో పోలీసుయంత్రాంగం-పాలనాయంత్రాంగం అప్రమత్తమయ్యింది. ఎస్పీ వరదరాజన్, ట్రైనీ ఎస్పీ చిట్టిరాజు, సి.ఐ షణ్ముక సుందరం,ఎస్సై కొమరన్,బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు అర్ధాని దినేష్,శివ, మున్నా తదితరులు సెల్ టవర్ వద్దకు వచ్చి క్రిందికి దిగిరావాలని కోరారు. తనపై పోలీసులు చట్టవిరుద్ధంగా రాజకీయ కక్ష సాధిస్తున్నారని సెల్ ఫోన్ తెచ్చిఇవ్వాలని అప్పుడే తాను కిందికి దిగుతానని అలీషా స్పష్టం చేసారు...దీంతో సుమారు రెండు గంటలపాటు ఉత్కంఠ నెలకొంది,ఆఖరుకి ఎస్సై కొమరన్ సెల్ఫోన్ తీసుకుని రావడంతో అలీషా కిందికి దిగగా సెల్ఫోన్ ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ పోలీసులు పట్టుకుని వెళిపోతుండటంతో తాను గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంటానని పారిపోతున్న అలీషాను పట్టుకుని సెల్ ఫోన్ తిరిగి ఇవ్వడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఎప్పుడూ యానాంలో ఇలాంటి ఘటనలు జరగలేదని పోలీసులే రాజకీయ నాయకులకు అండగా ఉంటూ అక్రమకేసులు పెడుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు అర్ధాని దినేష్ ఆరోపించారు... బాధితుడితో మాట్లాడిన ఎస్పీలు వరదరాజన్,చిట్టిరాజు ఘటనాస్థలివద్దకు వచ్చి బాధితుడు అలీషాతో మాట్లాడారు.తాను ఆత్మహత్యచేసుకుంటే పోలీసులే బాధ్యతవహించాలని అలీషా స్పష్టం చేశారు. ఘటనగురించి ఐటియాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసామని విచారణ జరుగుతుందని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

# మాజీ మంత్రి విడదల రజిని లక్ష్యంగా సొంత పార్టీ బీసీ నేత ఎన్.శ్రీకాంత్ చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి







**చిలకలూరిపేట మే 11 (అఖండ భూమి న్యూస్):** స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకుడు నకరికంటి.శ్రీకాంత్ ఈ నెల 3వ తేదీ రాత్రి తనపై జరిగిన దాడి గురించి పట్టణంలో ఉన్న రజక కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పాత్రికేయల సమావేశంలో వైసీపీ మాజీ మంత్రి విడదల రజిని ప్రోద్బలంతోనే తనపై ఈ దాడి జరిగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.?ఒక నర్సు బదిలీ కోసం తాను గతంలో ?3 లక్షలు ఇచ్చానని, ఆ పని పూర్తికాకపోవడంతో ఆ డబ్బును తిరిగి అడగడమే ఈ దాడికి ప్రధాన కారణమని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ దాడి మాజీ మంత్రి విడదల రజిని కనుసన్నల్లోనే జరిగిందని ఆయన ఆరోపించారు.మాజీమంత్రి విడుదల రజనీ అనుచరుడు పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నర్సరావుపేట, సాతులూరు, గోవిందపురం ప్రాంతాల నుండి మనుషులను రప్పించి దాడి చేయించారని సమాచారం ఉందన్నారు.?దాడిలో ఐరన్ రాడ్లు, బీరు సీసాలు ఉపయోగించినట్లు బాధితుడు తెలిపారు.దాడిలో పాల్గొన్న 12 మందిలో కుప్పల ప్రభుదాసు నాయుడు, అన్నపురెడ్డి దుర్గాప్రసాద్‌లను తాను స్పష్టంగా గుర్తించానని శ్రీకాంత్ చెప్పారు. తనకి కంటికి తీవ్ర గాయం కావడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాని తెలిపారు,ఈ లోపు పోలీసులు నిందితులపై నామమాత్రపు సెక్షన్లతో కేసు నమోదు చేశారని, సరైన విచారణ జరగడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అయితే సీఐ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఇప్పటికే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి వంటి సీనియర్ నేతలు తనని పరామర్శించడం జరిగిందని తనకు న్యాయం జరగకపోతే ఎస్పీ, ఐజీ కార్యాలయాల ముందు ధర్నా చేస్తానని, అలాగే తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో తన వద్దనున్న దాడికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ సాక్ష్యాలు తో పాటుగా అసలు విషయాలన్నీ బయటపెడతానని శ్రీకాంత్ హెచ్చరించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలపైనే ఇలా దాడులు చేయించడం దారుణమని, మాజీ మంత్రి మరియు ఆమె అనుచరుల నుండి తనకు ప్రాణహాని ఉందని శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు,దీంతో ?సొంత పార్టీకి చెందిన కార్యకర్తపైనే ఇలాంటి దాడులు జరగడం పార్టీ ప్రతిష్టకు విఘాతం కలిగించే అంశమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

# ప్రభాస్ ఫ్యాన్స్ షాక్ -- సప్తగిరి వ్యాఖ్యలపై క్లారిటీ!



మారుతి దర్శకత్వంలో వచ్చిన 'ది రాజా సాబ్' ఏకంగా రూ. 350 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన విజువల్ వండర్. ప్రభాస్ లాంటి గ్లోబల్ స్టార్ నటిస్తున్న సినిమాను చిన్న సినిమా అనడం ఎవరికైనా ఆశ్చర్యం కలిగిస్తుంది. టాలీవుడ్ కమెడియన్ సప్తగిరి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద దుమారాన్నే లేపాయి. తన కొత్త సినిమా 'పురుష' ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, ప్రభాస్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'ది రాజా సాబ్'ను చిన్న సినిమాల లిస్టులో చేర్చడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఆయన కావాలని అనలేదని, మాటల ప్రవాహంలో అలా వచ్చిందని సన్నిహితులు చెబుతున్నారు. అసలు సప్తగిరి ఏమన్నారు? దీనిపై వస్తున్న రియాక్షన్స్ ఏంటో ఒకసారి చూద్దాం. ప్రభాస్ మూవీ 'చిన్న' సినిమానా?: మారుతి దర్శకత్వంలో వచ్చిన 'ది రాజా సాబ్' ఏకంగా రూ. 350 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన విజువల్ వండర్. ప్రభాస్ లాంటి గ్లోబల్ స్టార్ నటిస్తున్న సినిమాను చిన్న సినిమా అనడం ఎవరికైనా ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రెస్ మీట్‌లో సప్తగిరి మాట్లాడుతూ.. "నేను ఇటీవల సరస్వతి, రాజా సాబ్, పురుష వంటి చిత్రాల్లో నటించాను. అవి చిన్న స్థాయి సినిమాలు కావడంతో ప్రేక్షకులకు పెద్దగా రీచ్ అవ్వలేదు, కానీ నేను మూవీస్ కంటిన్యూ గా చేస్తున్న అని" వ్యాఖ్యానించారు. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఫ్లోలో జరిగిన పొరపాటా: సప్తగిరి వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అయితే ఈ విషయాన్ని నిశితంగా గమనిస్తే, ఆయన ప్రభాస్ సినిమాను తక్కువ చేయాలనే ఉద్దేశంతో అన్నట్లు అనిపించడం లేదు. తను వరుసగా చేస్తున్న సినిమాల గురించి చెబుతూ, ఫ్లోలో ఆ పేరు కూడా వాడేసినట్లు కనిపిస్తోంది. ఒక కమెడియన్‌గా ఎప్పుడూ పాజిటివ్‌గా ఉండే సప్తగిరి, అంత పెద్ద ప్రాజెక్టును తక్కువ చేయరని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. 'పురుష' పైనే సప్తగిరి ఫోకస్: ప్రస్తుతం సప్తగిరి తన తదుపరి చిత్రం 'పురుష' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం అవుతున్న ఈ సినిమాకు వీరు వులవల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో సప్తగిరితో పాటు వెన్నెల కిషోర్ కూడా నటిస్తుండటంతో కామెడీ డోస్ గట్టిగానే ఉంటుందని తెలుస్తోంది. జూన్ 22న విడుదల కానున్న ఈ సినిమా గ్లింప్స్ మరియు టీజర్స్ ఇప్పటికే ఆడియన్స్‌లో మంచి హైప్ క్రియేట్ చేశాయి. క్లారిటీ ఇచ్చే ప్రయత్నం: ఇక కొందరు సప్తగిరి ఉద్దేశం అది కాదని, ఆయన కేవలం తన సినిమాల రిలీజ్ మరియు పబ్లిసిటీ గురించి సాధారణంగా మాట్లాడారు తప్ప, ప్రభాస్ క్రేజ్‌ను కానీ, సినిమా బడ్జెట్‌ను కానీ ఉద్దేశించలేదు. ఏదేమైనా ఒక చిన్న మాట ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారి, సినిమా ప్రమోషన్స్‌కు అనూహ్యమైన పబ్లిసిటీని తెచ్చిపెట్టింది. సప్తగిరి వ్యాఖ్యలు ప్రభాస్ అభిమానులను కాస్త ఇబ్బంది పెట్టినా అది కేవలం మాట పొరపాటే అని సర్దుకుపోవడం మంచిది అని ఫ్యాన్స్ భావించాలని కొందరు కోరుతున్నారు.ఇక ఆయన నటించిన 'పురుష' జూన్ 22న బాక్సాఫీస్ వద్దకు రాబోతోంది. కొత్త హీరో పవన్ కళ్యాణ్ బత్తులకి ఈ సినిమా ఎలాంటి గుర్తింపు తెస్తుందో, సప్తగిరి-వెన్నెల కిషోర్, కాంబో మనల్ని ఎంతలా నవ్విస్తుందో చూడాలి



# నితిన్ సైన్స్ ఫిక్షన్ మూవీ.. ఇప్పట్లో కష్టమేనా?




టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ ఒకప్పుడు వరుస విజయాలతో మంచి మార్కెట్ సంపాదించినా.. గత కొన్నేళ్లుగా మాత్రం సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. భీష్మ తర్వాత ఆ రేంజ్ హిట్ ను అందుకోలేకపోయిన నితిన్.. వరుసగా సినిమాలు చేస్తున్నా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు రావడం లేదు. ముఖ్యంగా గతేడాది విడుదలైన రాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలపై అభిమానుల్లో మంచి అంచనాలు ఉన్నా.. రెండూ నిరాశపరిచాయి. ఇలాంటి పరిస్థితుల్లో నితిన్ కొత్త ప్రాజెక్టుల ఎంపికలో జాగ్రత్తగా ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నారి సిరిసవాడ, టి సోమశేఖర్ ఆ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయ్ సినిమా ఫేమ్ అంజి కె. మణిపుత్ర చెప్పిన కథ నచ్చడంతో ఆ ప్రాజెక్ట్ ను కూడా ముందుకు తీసుకెళ్లాలని నితిన్ భావిస్తున్నారట. అయితే నాగవంశీ తన సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి విడుదల చేయాలనే ప్లాన్ లో ఉన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే దర్శకుడు వీఐ ఆనంద్ తో నితిన్ చేయాల్సిన సైన్స్ ఫిక్షన్ మూవీపై మాత్రం అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మొదట ఆ ప్రాజెక్ట్ పై మంచి హైప్ ఏర్పడింది. ఎక్కడికి పోతావు చిన్నవాడా, ఒక్కక్షణం, ఊరు పేరు భైరవకోన లాంటి విభిన్న కథలతో గుర్తింపు తెచ్చుకున్న వీఐ ఆనంద్.. నితిన్ కోసం కూడా ఓ కొత్త కాన్సెప్ట్ సిద్ధం చేసినట్లు ప్రచారం జరిగింది. ఆ సినిమా సైన్స్ ఫిక్షన్ జానర్ లో తెరకెక్కనుందని, అన్నదమ్ముల నేపథ్యంతో కథ సాగుతుందని సమాచారం. అంతేకాదు ఇందులో నితిన్ డ్యూయల్ రోల్ చేయనున్నారని కూడా టాక్ వినిపిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత నితిన్ మరోసారి డ్యూయల్ రోల్ లో కనిపించే అవకాశం ఉండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. గతంలో ఆయన చేసిన అల్లరి బుల్లోడులో డబుల్ రోల్ కనిపించినా.. ఆ సినిమా ఆశించిన ఫలితం ఇవ్వలేదు. అయితే ఇప్పుడు ఆ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్ ముందుకు సాగడంలో ప్రధాన అడ్డంకి బడ్జెట్ గా మారినట్లు తెలుస్తోంది. సైన్స్ ఫిక్షన్ కథ కావడంతో భారీ వ్యయంతో తెరకెక్కించాల్సిన పరిస్థితి ఉందట. కానీ వరుస ఫ్లాపుల కారణంగా ప్రస్తుతం నితిన్ మార్కెట్ కొంత తగ్గిందనే అభిప్రాయం వినిపిస్తోంది. దీంతో నిర్మాతలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు కాస్త వెనకడుగు వేస్తున్నారని సమాచారం. అంతేకాదు కథలో కొన్ని మార్పులు చేయాలని నిర్మాత సూచించారని, ముఖ్యంగా సెకండాఫ్ విషయంలో సందేహాలు వ్యక్తమయ్యాయని టాక్. ఖర్చు తగ్గించేలా మార్పులు చేయాలని కోరినా.. దర్శకుడు వీఐ ఆనంద్ తన అసలు విజన్ ను మార్చేందుకు అంతగా ఆసక్తి చూపలేదని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆ ప్రాజెక్టు ప్రస్తుతం తాత్కాలికంగా పక్కకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో నితిన్ వివిధ సినిమాలతో బిజీ కావడంతో.. వీఐ ఆనంద్ అదే కథను మరో హీరోకు వినిపించే ప్రయత్నంలో ఉన్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అదే సమయంలో నితిన్ మాత్రం ముందుగా సితార బ్యానర్ సినిమా ద్వారా స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమా విజయం సాధిస్తే ఆయన మార్కెట్ మళ్లీ బలపడే అవకాశం ఉంది. అప్పుడు వీఐ ఆనంద్ తో సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్ తిరిగి పట్టాలెక్కే ఛాన్స్ ఉందని అభిమానులు ఆశిస్తున్నారు. అదే నిజమైతే ఇప్పట్లో ఆ సినిమా సెట్స్ పైకి వెళ్లడం కష్టమేనేమో! మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్.. హాట్ టాపిక్‌గా కృతిసనన్ కామెంట్స్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని భామ కృతిసనన్. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా టాలీవుడ్‌లో ఈ భామకున్న ఫ్యాన్ బేస్ ఎక్కువే అని చెప్పాలి. చాలా కాలంగా హిందీ సినిమాలకే పరిమితమైన ఈ ముద్దుగుమ్మ కాస్ట్ కటింగ్ కారణంగా హీరోయిన్లు ఎలా ప్రభావితం అవుతున్నారో చెప్పుకొచ్చింది కృతిసనన్. బడ్జెట్ నియంత్రణలో భాగంగా నిర్మాతలు మొదట హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్ పెడుతున్నారని తాజాగా ఓ చర్చ నెట్టింట కొనసాగుతుంది. ఈ విషయమై కృతిసనన్ మాట్లాడుతూ.. మధ్య శ్రేణి (మిడ్ రేంజ్ హీరోయిన్లు) రెమ్యునరేషన్లను నిర్మాతలు పున: పరిశీలిస్తున్నారంది. అయితే ఇండస్ట్రీలో స్టార్ హీరోలకు ఇచ్చే భారీ రెమ్యునరేషన్లపై ఇప్పటికీ అతి తక్కువ స్థాయిలో చర్చ నడుస్తుందని చెప్పింది. కాస్ట్ కటింగ్ ఎఫెక్ట్ ప్రధానంగా హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులపైనే పడుతుందని అభిప్రాయపడ్డింది. అదే సమయంలో కేవలం టాప్ హీరోల రెమ్యునరేషన్లు తగ్గించుకుంటేనే మార్పు మొదలవుతుందని ఓ వర్గానికి చెందిన దర్శకనిర్మాతలు నమ్ముతున్నారని చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే బ్యాక్ టు బ్యాక్ బాక్సాఫీస్ ఫెయిల్యూర్స్ కారణంగా, థియాట్రికల్ రెవెన్యూ పడిపోవడం కారణంగా నిర్మాతలు ప్రొడక్షన్ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.

# బుట్టబొమ్మ తొలిసారి హద్దులు చెరిపేసిందా?

బుట్టబొమ్మగా ఫేమస్ అయిన పూజాహెగ్డే కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు వరుస విజయాలతో గోల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకున్న ముద్దుగుమ్మకు కొంతకాలంగా అదృష్టం కలిసిరావడం లేదు. తెలుగు,తమిళ్ లో కొన్ని సినిమాలు చేతిలో ఉన్నా? అవి రిలీజ్ అయి సక్సెస్ అయ్యే వరకూ గానీ అమ్మడి కెరీర్ ఎలా ఉంటుందన్నది క్లారిటీ రాదు. ప్రస్తుతం వరుణ్ ధావన్ సరసన -హై జవాని- అనే హిందీ చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాతోనైనా బాలీవుడ్ లో మళ్లీ సక్సెస్ అందుకోవాలని ఆశపడుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించి ముంబై వర్గాల్లో ఓ ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. పూజా హెగ్డే ఈ చిత్రం కోసం గ్లామర్ హద్దులను చెరిపేసి నటిపస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. సాధారణంగా తన సినిమాల్లో గ్లామర్‌కు ప్రాధాన్యత ఇచ్చే పూజా ఈ హిందీ ప్రాజెక్ట్ కోసం మరింత బోల్డ్‌గా కనిపించబోతోందని సమాచారం. బాలీవుడ్ నెటిజన్లను , యువతను ఆకట్టుకోవడానికి ఆమె ఈ విధమైన మేకోవర్ ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. -హై జవాని- చిత్రం యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోంది. వరుణ్ ధావన్ వంటి ఎనర్జిటిక్ హీరో సరసన పూజా నటిస్తుండటంతో ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందనే అంచనా లుంటాయి. ముఖ్యంగా పాటల్లో , కొన్ని కీలక సన్నివేశాల్లో పూజా గతంలో ఎన్నడూ లేని విధంగా గ్లామర్ యాంగిల్‌ను ప్రదర్శించబోతోందని బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. నటనకే పరిమితం కాకుండా బోల్డ్ యాంగిల్





తోనైనా తాను అనుకున్నది సాధించలనే పట్టుదలతో కనిపిస్తుంది. ప్రచార చిత్రాలు , లీక్ అయిన వార్తలు మాత్రం అమ్మడు అందాల ఆరబోతపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయి. సౌత్ సినిమాల్లో పద్ధతిగా కనిపించి మెప్పించిన భామ నార్త్ మార్కెట్ కోసం ఇలా రూట్ మార్చడం చర్చనీ యాంశమైంది. మారుతోన్న ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకోవడంలో భాగంగానే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వరుస పరాజయాలు ఎదురైనప్పుడు నటీనటులు ఇమేజ్‌ను మార్చుకోవడం సహజం. పూజా హెగ్డే కూడా అదే బాటలో పయనిస్తుంది. -హై జవాని- సక్సెస్ ఆమె బాలీవుడ్ కెరీర్‌కు ఊపిరి పోయడమే కాదు. మళ్ళీ టాలీవుడ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించడానికి దోహదప దుతుందని అమ్మడు బలంగా నమ్ముతుంది. షూటింగ్ దశలోనే ఇంతటి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా విడుదల తర్వాత ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి. మొత్తంగా పూజా హెగ్డే కెరీర్ గ్రాఫ్‌ను మళ్ళీ పైకి తీసుకెళ్లడానికి సర్వశక్తులూ ఒడ్డుతోంది. హద్దులు చెరిపేయడం అనేది గ్లామర్ పరంగానే కాకుండా వైవిధ్యమైన పాత్రలు చేయడానికి సిద్ధంగా ఉందనే సంకేతంగా భావించొచ్చు.

# రిలేషన్‌షిప్స్‌పై కొత్త ఫిలాసఫీ ఫరియా వ్యాఖ్యలు హాట్ టాపిక్

టాలీవుడ్ లో చిట్టిగా కుర్రాళ్ల మనసు దోచుకున్న ఫరియా అబ్దుల్లా, కేవలం అందంతోనే కాదు తన ఆలోచనలతోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్‌గా ప్రేమ, పెళ్లి గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా రిలేషన్‌షిప్స్ విషయంలో ఫరియా చెప్పిన కొత్త ఫిలాసఫీ విని చిట్టి మామూలు పిల్ల కాదు.. చాలా డెప్త్ ఉంది, అంటూ జనాలు కామెంట్స్ చేస్తున్నారు. ఆమె చెప్పిన ఆ ఆసక్తికర విషయాలేంటో ఇప్పుడు చూద్దాం. ప్రేమ వేరు.. పెళ్లి వేరు: చాలామంది ప్రేమ, పెళ్లి రెండూ ఒకటే అనుకుంటారు. కానీ ఫరియా దృష్టిలో ఇవి రెండూ పూర్తిగా వేరు వేరు అంశాలట. "ప్రేమ అనేది ఒక అద్భుతమైన అనుభూతి. మనల్ని ఒకరు ప్రేమిస్తున్నారు అన్న ఆలోచనే మనకి ఎంతో ధైర్యాన్ని, సంతోషాన్ని ఇస్తుంది. కానీ పెళ్లి అనేది ఒక బాధ్యత. ఒక మనిషి తనను తాను పూర్తిగా మార్చుకోవడానికి, కొత్తగా పరిచయం చేసుకోవడానికి పెళ్లి ఉపయోగపడుతుంది" అని ఫరియా తన అభిప్రాయాన్ని పంచుకుంది. పెళ్లి అర్థం మారిపోతుందా?: ప్రస్తుత జనరేషన్ పెళ్లి పట్ల ఆసక్తి కోల్పోతున్న విషయాన్ని ఫరియా చాలా క్లోజ్ గా అబ్జర్వ్ చేస్తోంది. "ఈ కాలం యువత ఆలోచనలు మారుతున్నాయి. భవిష్యత్తులో వివాహం అనే పదానికి అర్థమే మారిపోవచ్చు" అని ఆమె అనడం హాట్ టాపిక్ అయ్యింది. రిలేషన్‌షిప్స్‌ను పెళ్లి అనే ఒక చక్రం లో కాకుండా, సెల్ఫ్ ట్రాన్స్‌ఫార్మేషన్ లాగా చూడటం నిజంగా ఒక కొత్త పాయింట్ ఆఫ్ వ్యూ. మల్టీ టాలెంటెడ్ మాయమ్మ: ఇక కేవలం నటనకే పరిమితం కాకుండా ఫరియా తనలోని ఇతర కోణాలను కూడా బయటపెడుతోంది. రీసెంట్ గా 'జెట్లీ' సినిమాకు డబ్బింగ్ చెప్పింది, అలాగే 'మత్తు వదలరా-2'లో ఒక పాటకు లిరిక్స్ రాసి కొరియోగ్రఫీ కూడా చేసింది. అంతేకాదు, డైరెక్షన్ మీద ఉన్న ఇష్టంతో వచ్చే ఏడాది నుండే మెగా ఫోన్ పట్టేందుకు ట్రయల్స్ మొదలుపెడతానని హింట్ ఇచ్చింది. ఇక ఫరియాలోని ఈ ఆల్ రౌండర్ టాలెంట్ చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.'భగవంతుడు'తో రా ఫ్యాక్షన్ డ్రామా: ఇప్పటివరకు మోడ్రన్ పాత్రలు చేసిన ఫరియా, మొదటిసారి ఒక సీరియస్ రోల్ లో మనల్ని అలరించబోతోంది. తిరువీర్ హీరోగా వస్తున్న 'భగవంతుడు' చిత్రంలో ఆమె ఒక గ్రామీణ యువతిగా కనిపించనుంది. 1990ల నాటి పల్నాడు ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ సినిమాలో తన పాత్ర చాలా సవాలుగా ఉంటుందని ఫరియా చెప్పుకొచ్చింది. ఇక ఏప్రిల్ లేదా మే నెలలో రిలీజ్ కానున్న ఈ పాన్-ఇండియా మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. మొత్తానికి ఫరియా అబ్దుల్లా అటు సినిమాల్లోనూ, ఇటు తన ఫిలాసఫీతోనూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటోంది. +వఅ_ మనస్తత్వాన్ని రిఫ్లెక్ట్ చేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు సమాజంలో మారుతున్న బంధాల విలువలను గుర్తు చేస్తున్నాయి. మరి 'భగవంతుడు' సినిమాలో ఫరియా పర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతుందో, ఆమె డైరెక్షన్ కల ఎప్పుడు నెరవేరుతుందో వేచి చూడాల్సిందే!



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559